neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 02 శనివారం, ఆగస్టు 2025 సంపుటి : 15 సంచిక :349, పేజీలు 12 వెల : 5/-







## దిగజారుతున్న జర్నలిజం విలువలు... సోషల్ మీడియా పేరుతో

# అరాచకాలు



## సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

- అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు
- వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు
- నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్1(నీలగిరి వార్త ):

ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు..

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

### ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు

న్యూఢిల్లీ,ఆగస్ట్1(నీలగిరి వార్త ):



ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలున్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు– చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు– దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

## యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

### మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం

### 800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం

నల్లగొండ,ఆగస్ట్1(నీలగిరి వార్త ):



నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అ÷–కితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

### ఎవరిమెప్పకోసం ఈ విపరీత వ్యాఖ్యలు

### రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ,ఆగస్ట్1(నీలగిరి వార్త ):

రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్



## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

### ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

న్యూఢిల్లీ,ఆగస్ట్1(నీలగిరి వార్త ):

జమ్ముూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు– స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్ముూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు.





## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

న్యూఢిల్లీ,ఆగస్ట్1(నీలగిరి వార్త ):

2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ– శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ఈ

## తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

### ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మల ఇళ్లు

### వీటిపై బిఆర్ఎస్ నేతలో చర్చకు సిద్దం-మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్1(నీలగిరి వార్త ):



తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.

GENERAL NEWS

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

### 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
### నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
### సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్1(నీలగిరి వార్త ):

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా



అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫుట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు- ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

# జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

మొదటిపేజీ తరువాయి

ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచుకోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాలనటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకేతిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్‌ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

# ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో

### సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి
### బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
### నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
### కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
### లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్1(నీలగిరి వార్త):



సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కోట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

# తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

మొదటిపేజీ తరువాయి

56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా ఛైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా ఛైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులను సభపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీ-లు ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు కార్పొరేటర్ దేదీప్య.ఉచిత కరెంటు-, గ్యాస్ పథకం సరిగా అమలు కావడం లేదని కార్పొరేటర్ దేదీప్య విమర్శించారు. ఇప్పటికైనా గత ప్రభుత్వాలను విమర్శించడం మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబంలో కేసీఆర్ ఎవరికీ సీటు- కేటాయించిన బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసి పనిచేస్తామని ఉద్ఘాటించారు. ఉప ఎన్నికలో సీటు- ఆశిస్తున్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన సమాధానానికి బదులుగా పార్టీ సీటు- కేటాయిస్తే బరిలో ఉండేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో పార్టీ తరఫున ఎవరికీ సీటు- కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని దేదీప్య పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# దిగజారుతున్న జర్నలిజం విలువలు...అరాచకాలు

2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీసీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు- అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు-కుంటు-న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలిస్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే వాళ్లు. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెందారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు-, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు- మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పింఛన్ విధానం ప్రవేశపెట్టింది ఎన్టీ.ఆర్

-వైసీపీ ప్రభుత్వంలో పింఛన్ మంజూరు చేయలేదు -కూటమి ప్రభుత్వంలో మళ్ళీ కొత్త పింఛన్ మంజూరు:

-టీడీపీ డివిజన్ నాయకుడు పాండురంగ స్వామి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి సీతారామరాజు జిల్లా దారెలా పంచాయతీ పరిధిలో మాలిపుట్, కుమ్మరుపుట్,డింగూడ, పెదపేట గ్రామాలలో పింఛను దారులకు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పింఛన్ దారులకు పింఛన్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్బంగా టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రజలకు ఆర్థిక చేయూత అందిస్తూ, రైతులు,మహిళల సంక్షేమం కోసం నిబద్ధతతోపనిచేస్తోందని ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఆర్థిక సాయం అందిస్తోందని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని ఈ పథకం ద్వారా సామాజిక భద్రతా పథకాలను బలోపేతం చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకుంటుందని ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా మహిళలు,వృద్ధులు, వికలాంగులకు ఆర్థిక సాయం అందిస్తూ, సామాజిక న్యాయాన్ని సాధిస్తున్నామని వరవృద్ధులు,వికలాంగులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్ విధానం ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నాటి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు గతంలో వైసీపీ ప్రభుత్వంలో కనీసం ఒక్కరికి కూడ కొత్త పింఛను మంజూరు చేయలేని పరిస్థితి ఏర్పడిందని కానీ టీడీపీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన తరవాత కొత్త పింఛన్ మంజూరు చేసిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదేనని ప్రజలను మేలు కోరే ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమని టీడీపీ డివిజన్ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ మధు వార్డు మెంబెర్స్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## జీవిత భాగస్వామి (స్పౌజ్) పింఛన్లు పంపిణీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం మండలం లో సుమారు 204 నూతనంగా మంజూరు అయిన జీవిత భాగస్వామి (స్పౌజ్) పింఛన్లను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చేతుల మీదుగా శుక్రవారం స్థానిక ఎం.పి.డి.ఓ కార్యాలయంలో జరిపిన ఓ కార్యక్రమంలో అందజేశారు. చోడవరం మండల పరిషత్తు అధ్యక్షురాలు గాడి కాసమ్మ, ఎంపీడీవో ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల లోని వివిధ గ్రామాల నుంచి జీవిత భాగస్వామి పింఛన్లు కోసం వచ్చిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్లను పెంచి ప్రజలను ఆదుకున్న సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు ఈనెల నుండి కొత్తగా మంజూరు చేసిన వితంతు పెన్షన్ లను కూడా ప్రజలకు అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్లను రూ. 3000 లు నుండి రూ.4000 లకు పెంచడం జరిగిందని తెలియజేశారు. ప్రతీ ఇంటి ఆడపడుచుకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున ఉచితంగా అందిస్తున్నారని, ప్రజలకు వివరించారు. ఈనెల 15వ తారీకు నుండి స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకు రాబోతున్నారని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంటిలో ఎంతమంది స్కూల్ చదివే విద్యార్థులు ఉంటే వాళ్ళందరికీ తల్లికి వందనం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కనిశెట్టి మత్స్య రాజు, టౌన్ పార్టీ అధ్యక్షుడు చిన్నా, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, ఎంపీటీసీ చిన్నా, ఎంపీపీ గాడి కాసులమ్మ, ముఖ్య నాయకులు, మండల అధికారులు, పంచాయతి కార్యదర్శి తదితర అధికారులు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భం గా కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. మహిళలు కూడా పెద్ద ఎత్తున ఈ జీవిత భాగస్వామి పెన్షన్ ను అందుకున్న తరుణం లో అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే త్వరలోనే ఉచిత బస్సు సౌకర్యం అలాగే రైతు భరోసా, ఇలా అన్ని సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకురావడం వలన రాష్ట్రం లో చాలా కుటుంబాలు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది అని చెప్పడం జరిగింది.



## ఎన్టీఆర్ భరోసా, అన్నదాత సుఖీభవ పథకాలతో కూటమి ప్రజా విశ్వాసం

మండల ప్రధాన కార్యదర్శి జాగత్రాయ్

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దోడిపుట్ పంచాయతీ తలబిరడ గ్రామము, వనుగుమ్మ పంచాయతీ వనుగుమ్మ గ్రామము, మాకవరం పంచాయతీ మేథ గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్ టీడీపీ కూటమి నాయకులు కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం మరియు అన్నదాత సుఖీభవ పథకాలపై కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రజలకు ఆర్థిక చేయూత అందిస్తూ, రైతులు, మహిళల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు ఈ సందర్బంగా మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఆర్థిక సాయం అందిస్తోందని ఈ కార్యక్రమం కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని ఈ పథకం ద్వారా సామాజిక భద్రతా పథకాలను బలోపేతం చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.అన్నదాత సుఖీభవ పథకం గురించి కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరించారు. "ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 అందజేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంతో అనుసంధానం చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ హామీని నెరవేరుస్తున్నారు," అని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలు లబ్ధి పొందుతాయని చెప్పారు. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6 వేల సాయంతో కలిపి, రాష్ట్రప్రభుత్వం మరో రూ.14 వేలు ఇవ్వనుందన్నారు.ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టాల నివారణకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోందని ఆయన తెలిపారు. "రైతులకు హామీ ఇచ్చినట్టుగానే 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసి చూపిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని గర్వంగా చెప్పారు. ఈ పథకం రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోందని అయన ఉద్ఘాటించారు.కూటమి ప్రభుత్వం నిబద్ధత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అవిశ్రాంతంగా కృషి చేస్తోందని దేవినేని ఉమా అన్నారు. "ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా మహిళలు,వృద్ధులు,వికలాంగులకు ఆర్థిక సాయం అందిస్తూ, సామాజిక న్యాయాన్ని సాధిస్తున్నాం. అలాగే, అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తున్నాం," అని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని వర్గాల అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, ఈ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతం చేయడంలో దోహదపడుతున్నాయని మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దోడిపుట్ పంచాయతీ అధ్యక్షులు కె మోహన్, కె చందర్, కె సోదనో, రాజు, వనుగుమ్మ పంచాయతీ అధ్యక్షులు కె లైకోన్ పాల్గొన్నారు.

## సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చోడవరం యువకుడు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



చోడవరానికి చెందిన నేమాల చంద్రశేఖర్, ఉమ్మడి విశాఖ జిల్లాలో 19 వ ర్యాంకు తో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపిక కాబడ్డాడు. శుక్రవారం వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో చంద్రశేఖర్ సెలెక్ట్ అయినట్లు తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో 200మార్కు కి గాను చంద్రశేఖర్ కు 143 వచ్చాయి. చోడవరంలో పెయింటర్ గా పనిచేస్తున్న నేమాల నరసింగరావు కుమారుడు చంద్రశేఖర్. గతంలో చోడవరంలో వాలంటీర్ గా పనిచేసేవాడు. పేద కుటుంబం నుండి వచ్చిన ఇతను ఎంబిఎ వరకు చదివాడు. ప్రభుత్వ అధికారిగా కొలువు సాధించాలన్నది ఆ యువకుడి ఆశయం.

## పార్టీ బలోపేతానికై కార్యకర్తలు సైనికుల పనిచేయాలి-ఎంపీపీ ఈశ్వరి.

**డుబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

వైసిపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల పనిచేయాలని స్థానిక ఎంపీపీ బాగా ఈశ్వరి చెప్పారు.కితలంగి, కొర్ర పంచాయితీలలో మండల వైసిపి అధ్యక్షులు పరుశురాం ఆధ్వర్యంలో శుక్రవారం బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు మండల నాయకులు సమిష్టిగా కృషీ చేయాలని ఆమె కోరారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గడప గడపకు తిరుగుతూ వివరించారు. అనంతరం పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. పోతంగి పంచాయతీ పనసపుట్టు గ్రామంలో వైసీపీ కార్యకర్త గొల్లోరి మహదేవ్ కుమార్తె బోనేశ్వరిరజస్వల వేడుకల్లో హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సర్పంచ్లు లక్కే అర్జున్ ఓరబోయిన సుబ్బారావు కించుమండ సెగ్మెంట్ ఎంపీటీసీ గుజ్జెల విజయ వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్ గుంటసీమ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు లైగండ తూటంగి సెగ్మెట్ ఎంపీటీసీ బురిడీ రామారావు అరకు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి పాంగి నరసింగరావు మండల వైసీపీ ఉపాధ్యక్షుడు ఏ గణపతి మండల పార్టీ కార్యదర్శి మట్టం శంకర్ , పోతంగి వైస్ సర్పంచ్ జగ్గు నాయుడు మండల కార్యవర్గ సభ్యులు వంతల మోహన్ రావు మహిళా విభాగం నాయకురాలు వంతల బభిత మండల యువ నాయకులు కమ్మిడి విజయదశమి బాలరాజు చిరంజీవి, కృష్ణ, ప్రసాద్ పంచాయితీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆదివాసీ వార్త్సోత్స వాలు జయప్రదంచేయండి

**డుబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రపంచ ఆదివాసి వారోత్సవాలను జయప్రదం చేయాలని,గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు.టి.సూర్యనారాయణ కోరారు.మండలంలోని సాగర పంచాయతీ అడపవలస గ్రామంలోప్రపంచ ఆదివాసీ వార్సోత్స వాలుపురస్కరించుకుని గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండా అవిష్క రణ చేశారు.ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ ఆదివాసీ స్పెషల్ డీ ఏ స్సిఆదివాసుల కు100 శాతంఉద్యోగ. ఉపాధ్యాయ రిజర్వేషన్ నుఆగస్టు 9 ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన హక్కులు చట్టాలు పటిష్టం గాఅమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో చెడ్డ.రమూర్తి. చెడ్డ ప్రసాద్.చెడ్డ.మహాదేవ్.వి.సురేషకుమార్. తామర్ల.ప్రభాస్ పాల్గొన్నారు.



## కడుతులలో మలేరియా నివారణ కార్యక్రమం గ్రామంలో ఫ్రైడే డ్రై డే

**ముంచంగిపుట్టు, నీలగిరి వార్త ప్రతినిధి**



మండలం లో గల పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామంలో శుక్రవారం మలేరియా పిచికారి కార్యక్రమం నిర్వహించారు. ఫ్రైడే డ్రై డే సందర్భంగా గ్రామంలో సచివాలయం ఏఎన్ఎం పుష్ప వతి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జోల పుట్టు సచివాలయం ఏఎన్ఎం పుష్ప వతి మాట్లాడుతూ.. కడుతుల గ్రామంలో పారిశుద్ధ్య పనులు మెరుగు పరచడానికి లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యాంప్రసాద్ ఆదేశాలతో అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్ తో కలిసి నీటి నిల్వ ఉన్న ప్రదేశాలను శుభ్రపరచడం జరిగిందని, గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ వేయడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రతి గృహాలలో మలేరియా పిచికారి కార్యక్రమం నిర్వహించమని, ప్రజలు దోమతెరలు వాడాలని సూచించమని, దోమల నివారణకు చర్యలు, దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పార్వతి, ఆశ కార్యకర్త కిముడు శాంతమ్మ, అంగన్వాడి ఆయా పద్మ, మలేరియా పిచికారి కాంట్రాక్ట్ శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్పీడ్ పోస్టులో రిజిస్టర్డ్ పోస్టుల విలీనం సెప్టెంబరు నుండి అమలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

తంతి తపాల శాఖ లో బ్రిటిష్ కాలం నుండి అమల్లో ఉన్న రిజిస్టర్డ్ పోస్టు విధానాన్ని స్పీడ్ పోస్టులో విలీనం చేయబోతోందని అధికార వర్గాల బోగట్టా. ఈ విధానం సెప్టెంబరు ఒకటి నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి రానుంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వినియోగదారులకు అత్యంత వేగవంతమైన, మెరుగైన సేవల్ని అందించడం, ట్రాకింగ్ విధానాన్ని సులభతరం చేయడం, అన్ని సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకు రావాలని తపాలా శాఖ నిర్ణయించింది. ఆమేరకు దేశవ్యాప్తంగా అన్ని సర్కిళ్ల పరిధిలోని మెయిల్ ఆపరేషన్ డివిజన్లకు ఆదేశాలు అందినట్లు తపాల శాఖ ఆదికారులు తెలిపారు.




## నీరు అందక ఎండుతున్న పంటలు

తాళ్లపూడి పైడిమెట్ట ఎత్తిపోతల పథకం ట్రాన్స్ ఫార్మర్ దగ్ధం

ఐదు రోజులు గడుస్తున్న పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి మండలం లో ఉన్న పైడిమెట్ల ఎత్తుపోతల పథకం ట్రాన్స్ఫారం కాలిపోవడం వల్ల 5000ఎకరాలు పంట భూమికి నీరు అందక ఎండిపోతుంది.

వరుణుడు కరుణించక కాలవలో నీరు రాక రైతులు ఆందోళన చెందుతున్నారు కళ్ళముందే వరి నాట్లు ఎండిపోతున్న ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తొందరగా ప్రభుత్వ అధికారులు స్పందించి పైడిమెట్ట ఎత్తుపోతల పథకంకి నిధులు మంజూరు చేసి కొత్త ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి నీరు ఇవ్వాల్సిందిగా రైతులు తెలిపారు.. ఈ సమస్యపై పైడిమెట్ల ఎత్తిపోత పథకం చైర్మన్ ముళ్ళపూడి రామచంద్ర మూర్తిని వివరణ కోరగా ట్రాన్స్ఫారం కాలిపోవడం కారణంగా సాగునీరు అందించడానికి ఇబ్బంది ఉందని ఈ పథకం ప్రారంభ నుంచి నిధులు మంజూరు కాలేదని ఈ సమస్యను స్థానిక శాసన సభ్యులకి నీటిపారుదల శాఖ మంత్రికి జిల్లా కలెక్టర్, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లామని తొందరలోనే సమస్య పరిష్కరిస్తామని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని స్కీం చైర్మన్ ముళ్ళపూడి రామచంద్ర మూర్తి తెలియజేశారు.

## పదవ తరగతి సర్టిఫికెట్లు పోయాయి.

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

పదవ తరగతి సర్టిఫికెట్లు పోయాయని బాధితురాలు ఆవేదన వ్యక్తపరిచారు. కర్ణాటక రాజు కర్ణాటక సంతోష్ కుమారి కుమార్తె కర్ణాటక శ్రీవల్లి చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి సమీపానగల కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి చదువుకుంది. ఇటీవల కళాశాలలో చేరెందుకుగాను చోడవరం వెళ్లి వస్తుండగా దారిలో సర్టిఫికెట్లు పడిపోయాయని ఎవరికైనా లభిస్తే 9121986939 నెంబర్కు ఫోన్ చేసి అందజేయాలని ఆమె కోరారు. తన బంగారు భవిష్యత్తు నాశనం కాకుండా సహకరించాలని బాధితురాలు వేడుకుంటుంది.



# రెండో రోజు ఉత్సవంగా తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ క్రీడలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వరంలో మామునూరు పిటిసి వేదికగా నిన్న ప్రారంభమైన రెండవ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్, రెండవ రోజువ రోజు విజయవంతంగా కొనసాగుతున్నాయి. రెండువ రోజున్కె నేడు డ్యూటీ మీట్‌లో భాగంగా శుక్రవారం బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిలాలకు సంబంధించి నాలుగు విభాగాలు, కంప్యూటర్, వీడియాగ్రఫీ సైటిఫిక్ ఏయిడ్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ రెండవ రోజున నిర్వహిస్తున్న పోటీలను పర్యవేక్షించడంతో పాటు డ్యూటీ మీట్ ఏర్పాట్లపై ఈ పోటీల్లో పాల్గొన్న పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోగా, డ్యూటీ మీట్ ఏర్పాట్లు బాగున్నాయని ముఖ్యంగా వసతి,భోజన ఏర్పాట్లపై పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ డ్యూటీ మీట్ ఏర్పాట్లను ఏర్పటికప్పుడు పర్యవేక్షించిన అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్,శ్రీనివాస్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్ పోటీలు రేపటితో ముగుస్తాయని. రేపు సాయంత్రం ఐదు గంటల నుండి జరగబోయే ముగింపు వేడుకలను ముఖ్య అతిధిగా రాష్ట్ర పోలీస్ డీజీపీతో డా. జితేందర్‌తో పాటు, జైళ్ళ విభాగం డీజీపీ డా.సౌమ్య మిశ్రా విశిష్ట అతిధిగా పాల్గొంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు.



# కేంద్ర భూ వనరుల శాఖ కార్యదర్శి తో నక్ష సర్వే పై. కలెక్టర్లు కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

న్యూఢిల్లీ నుండి కేంద్ర భూ వనరుల శాఖ కార్యదర్శి మనోజ్ కుమార్ పైలెట్ ప్రాజెక్టు కింద భూముల డిజిటల్ రికార్డుల కోసం చేపట్టిన 'నక్ష సర్వే' పై శుక్రవారం సంబంధిత కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుండి డాక్టర్ సత్యశారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యదర్శి మనోజ్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద 157 మున్సిపాలిటీలను ఎంపిక చేయగా తెలంగాణలో 10 మున్సిపాలిటీలు, ఎంపిక కాగా అందులో వరంగల్ నుండి వర్ధన్నపేట ఉందని అన్నారు.పైలట్ కార్యక్రమం మొదటి దశలో ఏరియల్ సర్వే పూర్తయిన నేపథ్యంలో ఆయా మున్సిపాలిటీల సెక్టార్ల ల్యాండ్ డిజిటలైజేషన్ ప్రాజెక్టు గురించి సమీక్షించారు. నక్ష ప్రాజెక్ట్ లో చేయవలసిన పనుల గురించి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయి ఏర్పాటు చేసిన శిక్షణ బృందాలచే ఇంటింటికి తిరిగి సర్వే చేయుటకు రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్ సుధీర్, ల్యాండ్ సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ప్రశిక్షణ్ అభియాన్ కార్యక్రమనికి విచేస్తున్న అతిధిలకు. స్వాగతం పలుకుతున్న డాక్టర్ వన్నాల వెంకట రమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ లోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రెండు రోజుల బీజేపీ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమనికి ముఖ్య అతిధిలుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు , మురళీధర్ రావు ప్రధాన కార్యదర్శి సంస్థాగత చంద్ర శేఖర్ జి వారితో పాటు పాల్గొని అనంతరం వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ సైదాంతిక సాధికారత సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి చేపట్ట వలసిన ప్రణాళికలను నిర్మాణాత్మక వ్యవహారాలను గురించి ఈ కార్యక్రమంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ , హనుమకొండ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిలు మల్లాది తిరుపతి రెడ్డి , భకం హరిశంకర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , జిల్లా ఉపాధ్యక్షులు రంజిత్ , రాష్ట్ర పదధికార

# తండ్రి రైటర్, కొడుకు కానిస్టేబుల్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండల పోలీస్ స్టేషన్లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న కంకిపాటి ముదయ్ కుమారుడు అభిషిక్త్ నేడు విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో సివిల్ కానిస్టేబుల్ ఎంపిక అయ్యడు. కొడుకు సివిల్ కానిస్టేబుల్ గా ఎంపిక అవడం తో తండ్రి ఆనందానికి అవధు లేవు. అభిషిక్త్ కొవ్వూరు ఏబీఎన్ కాలేజీలో డిగ్రీ చదివాడు, హెూటల్ మానేజ్మెంట్ చేసాడు, కొవ్వూరు లైబ్రరీ లో చదివి స్వయం కృషి తో ఏ కోచింగ్ లేకుండా జాబ్ కొట్టి శభాష్ అనిపించుకున్నాడు,

ఈ సందర్భంగా తాళ్లపూడి స్టేషన్ ఎస్.ఐ రామకృష్ణ, వారి సిబ్బంది రైటర్ కంకిపాటి ముదయ్ కి అభినందనలు తెలిపారు





# చిరుమర్రి గ్రామంలో వరి సాగుపై అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ.

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 1.

ముదిగొండ మండల పరిధిలోని చిరుమర్రి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వరి సాగుపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి ఇందు భవాని క్షేత్రస్థాయిలో వరి పొలాలను సందర్శించి, వరి నాటు వేసే ముందు రైతులు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలపై వివరంగా సూచనలు అందించారు. నీటి సరఫరా, నాణ్యమైన విత్తనాల ఎంపిక, పొలాల సమతుల్యత, తగినంత ఎరువుల వినియోగం, పెస్టిసైడ్ల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు మార్గదర్శనం చేశారు.అనంతరం, రైతు సీతా రామారావుకి ప్రభుత్వం తరఫున నాణ్యమైన విత్తనాలను అందజేయడం జరిగింది. ఆయన వాటితో సాగు ప్రారంభించిన పొలాన్ని పరిశీలించిన అధికారిణి, నాణ్యమైన విత్తనాల ద్వారా దిగుబడి మెరుగవుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న వనరులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో కొత్త ఉత్సాహం నెలకొని, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలన్న ఆత్మవిశ్వాసం పెరిగిందని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం మంచి స్పందన కలిగించింది. వ్యవసాయ శాఖ సూచనలు గ్రామీణ రైతులకు మార్గదర్శకంగా నిలిచాయి.



# ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో పదవీ విరమణ, బదిలీలతో ఘన సన్మాన కార్యక్రమం.

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 1.



ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ కొండా సైదయ్య పదవీ విరమణను పురస్కరించుకొని ఆయనను ఖమ్మం రూరల్ ఏసీపీ బి. తిరుపతి రెడ్డి, ఇన్స్పెక్టర్ ఓ. మురళి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అలాగే బదిలీపై వెళ్లిన ఎస్ఐలు గజ్జెల నరేష్, సూర్యనారాయణ మరియు ఇతర సిబ్బందిని సన్మానించారు. అదేరోజు పోలీస్ స్టేషన్‌లో కొత్తగా నిర్మించిన కౌన్సిలింగ్ గది, స్టేషన్ ప్రాపర్టీ భద్రత గదికి ఏసీపీ తిరుపతి రెడ్డి ప్రారంభం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తాం కొవ్వూరు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి

చాగల్లు/ కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఎన్టీఆర్ భరోసా పథకంలో పెన్షన్లు అందజేస్తామని కొవ్వూరు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి అన్నారు. మండల కేంద్రం చాగల్లులో ఎన్టీఆర్ భరోసా పథకంలో నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్లను లబ్ధిదారులకు అందేశారు. గత ప్రభుత్వంలో అనర్హులకు పింఛన్లు పంపిణీ చేసి వ్యవస్థను నాశనం చేశారన్నారు. అనంతరం మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధిని చంద్రబాబు నాయుడు పరిగెత్తిస్తుంటే జగన్మోహన్ రెడ్డి లిక్కర్ సొమ్మును ఇంకా భద్ర పరుచుకుంటున్నారని మండిపడ్డారు. చాగల్లు మండలం 9109 పింఛన్లకు రూ.3.96 కోట్లు వెచ్చించగా నూతనంగా మంజూరైన 137 స్పౌజ్ పింఛన్లకు రూ.5.48 లక్షలు అదనంగా పెరిగాయన్నారు. మొత్తం 9246 పింఛన్లకుగాను రూ.4.23 కోట్లు పంపిణీ చేయటం జరిగిందని ఎంపీడీవో శ్రీదేవి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చాగల్లు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జొన్నకూటి సుబ్బారావు, తహసీల్దార్ ఎం.మెరికమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేష్, జె.ఆనంద్, బొల్లిపో బన్ను పాల్గొన్నారు.



# మొరాయించిన సిటీ అధికారుల అగచాట్లు

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి



విద్యుత్ సిటీ మొరాయించడంతో అధికారులకు సైతం అగచాట్లు తప్పలేదు. అప్పలరాజుపురం సబ్ స్టేషన్కు విద్యుత్ సరఫరా చేసే ప్రధాన లైన్కు సంబంధించి బయల పూడి వద్ద సిటీ మొరాయించింది. దీంతో అప్పలరాజుపురం సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న చీడికాడ ఏఈఎన్ వెంకట్రావు, మాడుగుల విద్యుత్ ఏఈ, చీడికాడ సబ్ ఇంజనీర్, చీడికాడ లైన్ ఇన్స్పెక్టర్, చీడి కాడ లైన్మెన్ రాత్రి 9 గంటల సమయంలో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరి సిటీ మరమ్మత్తు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్నప్పటికీ సంబంధిత లైన్మెన్లు జేఎల్ఎంలు హాజరు కాలేదు, అధికారుల బృందమే మరమ్మత్తులు చేసి విద్యుత్ సరఫరాకు కృషి చేశారు. అధికారులు వచ్చి పనులు చేస్తున్న సంబంధిత లైన్మెన్లు రాకుండా ఇళ్ళకే పరిమితం అవడం చూస్తుంటే ఇది నిర్వహణలో ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. సచివాలయ లైన్మెన్లు సైతం స్పందించలేదంటే పరిస్థితి ఎలా ఉందో అధికారులు తెలుసుకోవాలి

# బయో మిథనైజేషన్, బయో గ్యాస్ యూనిట్ ల ఏర్పాటు కు ఎన్ఐయుఏ తో బల్దియా ఒప్పందం.

వర్చువల్ గా సమావేశం నిర్వహించిన ఎన్ఐయుఏ డైరెక్టర్.

దృశ్య మాద్య సమీక్షలో పాల్గొన్న కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



నగరం లో బయో మిథనైజేషన్ బయో గ్యాస్ యూనిట్ ల ఏర్పాటు కు ఎన్ఐయుఏ తో బల్దియా ఒప్పందం కుదుర్చు కుంది. ఈ ఒప్పందానికి సంబం ధించి శుక్రవారం వర్చువల్ గా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ ఐ యు ఏ)డైరెక్టర్ డా. డెబోలినా కుందూ డిల్లీ నుండి నిర్వహించిన దృశ్య మద్య సమీక్షలో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎన్ఐయుఏ డైరెక్టర్ మాట్లాడుతూ సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణలో భాగం గా జీ డబ్ల్యు ఎం సి, కేంద్ర ప్రభుత్వ విభాగానికి చెందిన ఎన్ఐయుఏ తో బయో మిథనైజేషన్ బయో గ్యాస్ యూనిట్ ల ఏర్పాటు కొరకు మెమోరండం ఆఫ్ అగ్రిమెంట్ (ఎం ఓ యు) అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు.అనంతరం కమిషనర్ నగర స్థితి గతులను వివరిస్తూ నగరవ్యాప్తంగా ప్రతిరోజు సుమారు 404 టన్నుల చెత్త ఉత్పత్తి కావడం అవుతుందని, అట్టి చెత్తను ప్రాసెసింగ్ చేయడానికి ఈ యూనిట్లు ఎంతో ఉపయుక్తమని ఇందుకు సంబంధించి ఎన్ఐయుఏ వారికి నగర శానిటేషన్, చెత్త నిర్వహణ కు సంబంధించి సమగ్ర సమాచారం అందజేస్తామని, వారే ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండరింగ్ ప్రక్రియ నిర్వహించి డిపిఆర్ ను సిద్ధం చేసి ఒక ఏజెన్సీ ను నగరం లో సూచించిన విధానాలను అమలు చేయడానికి కేటాయిస్తారని, ఏజెన్సీ నిర్ణయం జరిగేవరకు ఎన్ఐయుఏ బల్దియా కు సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ డి ఈ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించాలి. జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఈరోజు సంబంధిత అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ తన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాలు వారోత్సవాన్ని ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జరుపుకుంటామని ఈ సంవత్సరం థీమ్ "తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి: స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండి" గా నిర్ణయించారని దానికి అనుగుణంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వారోత్సవం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు, పాలసీ నిర్ణేతలకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం. తల్లిపాల ప్రారంభంలో ఆలస్యం, ఉద్యోగ సమయంలో తల్లులకు మద్దతు లోపాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని తగిన విధాన మార్పులకు దారితీసే విధంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జయంతి తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల సందర్శనలతో పాటు తల్లులకు మద్దతు, కౌన్సెలింగ్, తల్లిపాల ప్రాముఖ్యతపై పోస్టర్ల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ ,సిడిపిఓలు శ్రీమతి విశ్వజ ,స్వాతి , పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీమతి సుమలత, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్టల్ కమ్యూనిటీ, సాహెబ్ నగర్, వనస్థలిపురం ప్రథమ వార్శికోత్సవం

ఆహ్లోదభరిత వాతావరణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ

సంప్రదాయ దీపప్రజ్వలన, గణపతి స్తోత్రంతో కార్యక్రమం ఆరంభం

ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

క్రిస్టల్ కమ్యూనిటీ, సాహెబ్ నగర్, వనస్థలిపురం లోని క్రిస్టల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 1వ వార్షికోత్సవ వేడుకలు ఆహ్లోద భరిత వాతావరణంలో ఆధ్యాత్మిక కారక్రమాలు నిర్వహించబడ్డాయి. సంప్రదాయ దీపప్రజ్వలన, గణపతి స్తోత్రంతో ఆరంభమైంది. కుటుంబ సభ్యుల సమక్షంలో వార్షికోత్సవ కేక్ కటింగ్, సభ్యుల జన్మదిన వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ప్రాంతాల ప్రతినిధులయిన ఆర్. నరసింహ జనరల్ సెక్రటరీ పి.ఎస్.ఎన్. చౌదరి వైస్ ప్రెసిడెంట్ ఎం. సత్తయ్య గౌడ్ రంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు డి.వేణుగోపాల్ రావు వైస్ ప్రెసిడెంట్ మేడ్చల్ మల్కాజ్ గిరి సత్యనారాయణ లను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో స్వరఝరి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కె.జ్ఞానకుమార్ బృందం అందించిన సంగీత కార్యక్రమం ప్రత్యేకఆకర్షణగా నిలిచింది. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మహిళల గాన ప్రదర్శనలు భక్తి, సాంస్కృతిక వాతావరణాన్ని తలపించాయి మహిళల చేత మహిళా కళాకారుల సత్కారంభావోద్వేగ వాతావరణంగా నిలిచినట్లు అద్యక్షులు కానాల శ్యామ్ సుందర్ రావు తెలిపారు ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించిన క్రిస్టల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యవర్గ సభ్యులు టి. మధుసూదన్ జి.నాగన్న, ఆర్. కుమార్, విశ్వేశ్వరరావు, మహిపాల్ రెడ్డి, హనుమంతరావు, వి. సత్యవతి, జి. విద్యావతి, కె. నీరజారెడ్డి,అనురాధ,వి.కల్పన, పీవీవీ సత్యనారాయణ, ఎం. అశోక్, రామమోహన్, అంజి రెడ్డి, పి.వెంకట్ రెడ్డి, జావేద్, వీరస్వామి, సాగర్ కలాల్, బి. రాజ్ గోపాల్, జె. వేదవ్యాస్, కవిత రెడ్డి, ఇందిర, స్వప్న, ఇందువదన, లావణ్య, దుర్గా శిరీష తదితర సభ్యులకు శ్యామ్ సుందర్ రావు ధన్యవాదాలు తెలియజేశారు



## ఎమ్మార్పీఎస్ మహాగర్జనకు కెన్ పిఎస్ మద్దతు



**తాండూరు , ఆగస్టు 1 :**

ఎమ్మార్పీఎస్ చేపడుతున్న మహాగర్జనకు కెన్ పిఎస్ మద్దతు పలికింది. పింఛన్లు పెంచాలని ఈనెల 2న కొడంగల్ లో చేపడుతున్న మహా గర్జన సన్నాహక సభకు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వస్తునందున ఎమ్మార్పీఎస్ మహాగర్జనకు మద్దతు తెలుపు తున్నట్లు కెన్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రప్ప తెలిపారు.

## ఎరువులు ఎక్కువ ధరకు అమ్ముతున్న ఫర్టిలైజర్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

### - రైతు సంఘం జిల్లా ఉపధ్యక్షులు ఆర్ మహిపాల్ డిమాండ్

**తాండూరు, ఆగస్టు 1 :**

తాండూర్ నియోజవర్గంలోని యాలాల, బషీరాబాద్ పెద్దేముల్,తాండూర్ మండలాల లో ఫర్టిలైజర్ షాపులలో రైతు ఆగ్రోస్ షాపులో యూరియా డిఏపి ప్రభుత్వం ధర కన్నా రూ. 200 ఎక్కువ అమ్ముతున్న ఫర్టిలైజర్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపధ్యక్షులు ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు. అగ్రికల్చర్ అధికారుల పర్యవేక్షణ నిరంతర పెరగాలని రైతు సంఘం తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నా%శీ% అన్నారు. మండల కేంద్రంలో కాకుండా గ్రామాలలో కూడా అడ్డగోలుగా పుట్టుకొస్తున్న ఫర్టిలైజర్స్ లో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ అధికారులకు డిమాండ్ చేశారు. అధిక ధరలకు ఎరువులు విక్రస్తున్న ఫర్టిలైజర్స్ పై చర్యలు లేనిచో అగ్రికల్చర్ కార్యాలయంముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, రైతులు కిషన్ నాయక్ ,రుస్తుం రాంచందర్ , మహమ్మద్ మహీమూద్, సతీష్ , నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## తాండూర్ లో డబుల్ బెడ్ రూం ఇండ్లు పేదలకుపంపిణీ చేయాలి

### - సిపిఎం ప్రజా సంఘాల డిమాండ్

**తాండూరు, ఆగస్టు 1 :**

తాండూరు పట్టణంలో హైదరాబాద్ రోడ్ మార్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి ఇండ్లు లేని పెద ప్రజలకు పంపిణీ చేయాలనీ సిపిఎం ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యు మల్కయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతోనే సంవత్సరం పైన గడిచిన డబల్ బెడ్ రూమ్ లు పూర్తి చేయకుండా ప్రజలకు పంపిణీ చేయకుండా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అనేక మంది నిరుపేదలు అద్దె ఇండ్లలో ప్రతిరోజు కూలి నాలి చేసుకొని బ్రతుకు తెరువు కొనసాగిస్తున్నారని అన్నారు. విపరీతంగా ధరలు పెరుగుదల వల్లన ప్రజలకు కార్మికులకు తాండూరు పట్టణంలో చాలామంది కిరాయి ఇండ్లలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పేద ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని ఇప్పటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. తాండూరు పట్టణంలో ఉన్న నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్చేశారు. గత ప్రభుత్వం అనేకసార్లు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని హైదరాబాద్ రోడ్డు మార్గంలో డబల్ బెడ్ రూమ్ నిర్మించి పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇస్తామని వాటి పేరుతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన వాటిని పూర్తి చేయకుండా పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేసింది కాబట్టి ఆ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించారని పేర్కొన్నారు. ఇపుడు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను గ్రామాలలో అర్హులైన వారికి గుర్తించి ఇవ్వాలని కార్మికులకు మున్సిపల్ వర్కర్స్ ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇండ్లు లేని నిరుపేదలందరు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మహిపాల్ ,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సతీష్ రాములు చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.




## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**ఎల్బీనగర్ నీలగిరి వార్త ఆగస్టు 1:**

ఎల్బీనగర్ నియోజకవర్గం లో నూతన రేషన్ కార్డుల పంపిణీ మహోత్సవ కార్యక్రమం కర్మన్ ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరుకాగా.. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి , కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి , సుజాత నాయక్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరయ్యారు. జోనల్ , హేమంత్ కేశవ్ పాటిల్ , కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్లు వేణుగోపాల్, జానకి , డీఎస్ఓ వనజాత , జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుజాత హాజరయ్యారు.




## వసతి గృహాల్లో, ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న మరమత్తు పనులను వేగవంతం చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శుక్రవారం నవాబ్ పెట్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాల, బీ.సీ.వసతి గృహం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీ.సీ. వసతి గృహం పనులను పూర్తి చేసి ఆగస్టు 15 లోపు అన్ని వసతులతో అందుబాటులోకి తీసుకురావాలని అధికారుల సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడంతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లోని విద్యార్థిని విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. కేజీబీవీ పాఠశాలలోని తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఇంగ్లీషులోనే మాట్లాడుకోవాలని, అప్పుడే ఇంగ్లీషును అనర్గళంగా మాట్లాడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభిప్రాయాలను, కావలసిన సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. నీ సందర్భంగా విద్యార్థినీలకు నోటు పుస్తకాలను కలెక్టర్ అందజేశారు. మండలంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్మాణాలు చేపట్టుకుంటున్న లబ్ధిదారులకు చెల్లింపుల్లో ఏదైనా సాంకేతిక లోపం ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సమస్యలు పరిష్కరిస్తానని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ చేపట్టుకుంటున్న తీరును పరిశీలించి లబ్ధిదారుతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో తహసీల్దార్ బుచ్చయ్య, ఎంపీడీవో అనురాధ, ప్రిన్సిపాల్ లు డాక్టర్ కృష్ణకుమార్, శ్రీలత, పంచాయతీ కార్యదర్శి నవనీత లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుడు రాఘవన్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన

### వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొటాలగూడ మాజీ సర్పంచ్ రాఘవన్ నాయక్ జన్మదిన వేడుకలను వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు వికారాబాద్ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో రాఘవన్ నాయక్ కు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరశురాం నాయక్, మాలే లక్ష్మణ్, దీపు, సందీప్, సర్పరాజ్, వెంకట్, పెండ్యాల అనంతయ్య, జిలాని, బాదం అశోక్, బషీర్, విజయ్ నాయక్, కల్కుడా ప్రభాకర్, గంగూలి, రమేష్ నాయక్, జబ్బార్, సుధీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆగస్టు 1వ తేదీన బ్లాక్ డేగా నల్ల బ్యాడ్జిలతో నిరసన

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చౌడపూర్ వెంకటేష్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాలమహానాడు ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ అంశం పైన సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చి సరిగ్గా ఏడాది కాలం పూర్తయినా సందర్భంగా ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఆగష్టు 1 వ తేదీని బ్లాక్ డే గా నల్ల బ్యార్జీలు పెట్టుకొని నిరసన తెలుపడం జరిగింది తెలంగాణ లో మాల ఉద్యోగులకు విద్యార్థుల కు రోస్టర్ విధానం జీవో నంబర్ 99 ద్వారా చాలా నష్టం జరిగింది ప్రభుత్వం పునరాలోచన చేసుకొని సవరించాలి 1.ఎస్సీ వర్గీకరణ ద్వారా చేసిన మూడు గ్రూపులలో మూడవ గ్రూపు రోస్టర్ పాయింట్ వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది వెంటనే ఈ రోస్టర్ పాయింట్స్ ను సరి చేయాలి. 2.ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్ ఉద్యోగ నోటిఫికేషన్ సంక్షేమ పథకాలలో లో వర్గీకరణ చేయరాదు. 3.ఎస్సీల పెరిగిన జనాభా ప్రకారం 20% శాతం రిజర్వేషన్లు పెంచాని ప్రభుత్వన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్. కార్యదర్శి ఏనికెపల్లి శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు కే. అనంతరాములు బి.శివరాజ్ జిల్లా కోశాధికారి బి. రత్నం, వికారాబాద్ జిల్లా సలహాదారులు కావలి వసంత్ కుమార్, రిటైడ్ టీచర్ బాలయ్య జ్ఞనేశ్వర్ రవి అంజి తదితరులు పాల్గొన్నారు



## అక్రమ మైనింగ్‌పై జిల్లా టాస్క్ ఫోర్స్ కొరడా

### ఐదు ట్రాక్టర్లు, రెండు జేసీబీలు సీజ్

### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**





జిల్లాలోని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాల్ సింగ్ తండా శివారులో అక్రమ ఎర్ర రాయి తవ్వకాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు ఈ రోజు మెరుపు దాడి చేసి అక్రమంగా తవ్విన ఎర్ర రాయిని కర్ణాటక రాష్ట్రానికి తరలించడానికి సిద్ధంగా ఉన్న ఐదు ట్రాక్టర్లు, తవ్వకాలకు ఉపయోగిస్తున్న రెండు జేసీబీలను జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి, వారిపై పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది అని అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక, రాతి, మట్టి, ఇతర ఖనిజాలను అక్రమంగా తవ్వడం, తరలించడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. అటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపినారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

### షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగ%శీ%పేట్ 1 వ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని మరియు ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి కి మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాకు మొత్తం 02 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ షెడ్యూల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2 లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు 01. 6.2018 నుండి 31. 05.2019 మద్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ధరఖాస్తూ ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 10 కలెక్టరేట్ కార్యాలయంలో వికారాబాద్ పొందగలరు. పూర్తి చేయబడిన నిర్ణీత ధరకాస్తు పారంను సంబంధిత ధ్రువపత్రములతో సమర్పించుటకు చివరి తేది. 08.08.2025 పూర్తి వివరాలకు 9573859268 నెంబర్ ను సంప్రదించగలరు.

## కురువ భీమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సీనియర్ జర్నలిస్టు, కురుమ సంఘం నాయకులు జైదుపల్లి గోపాల్ తండ్రి కుర్వ బీరయ్య మూడు రోజుల క్రితం మరణించగా కురుమ సంఘం రాష్ట్ర నాయకులు శుక్రవారం గోపాల్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపాల్ తండ్రి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గె మల్లేశం కురుమ, రాష్ట్ర ఎంపీడీవోల సంఘం మాజీ అధ్యక్షులు మల్ల సత్తయ్య కురుమ, ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షుడు పటాన్చెరువు కార్పొరేటర్ బూరుగడ్డ నాగేష్ కురుమ, గొర్రెల కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానందం కురుమ, కురుమ సంఘం యువజన అధ్యక్షుడు తూముకుంట అరుణ్ కుమార్ కురుమ, రాష్ట్ర కురుమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ కురుమ, సంఘం రాష్ట్ర నాయకులు ప్రకాష్ కురుమ, కురుమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు తూముకుంట అరుణ్ కుమార్ కురుమ, నర్సింహులు కురుమ, వికారాబాద్ జిల్లా నాయకులు మాధవ్, టి శంకర్, గుత్తి గోపాల్ కురుమ, శ్రీనివాస్ కురుమ, సాయన్న కురుమ, రాములు మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి, తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్న రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్య క్రమాన్ని ముగించుకుని అనంత గిరి గుట్ట మీదుగా వికారాబాద్ వస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ కు అనంతగిరి గుట్ట దిగువన బైక్ యాక్సిడెంట్ అయి రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని గుర్తించి వెనువెంటనే కాన్వాయ్ ను ఆపి వాహనం దిగారు. బాధితుడిని పరామర్శించి అవస రమైన ప్రథమ చికిత్స అందించాలని తన సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. అంంబు లెన్స్ ను పిలిపించి గాయపడ్డ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని స్థానిక పోలీసులను స్పీకర్ ప్రసాద్ కుమార్ , ఆదేశించారు. ప్రమాద ఘటన చూసిన వెంటనే సభాపతి , కాన్వాయ్ ను ఆపడం, ఆయన స్పందించిన తీరు, బాధితుడికి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు సభాపతి గారిని ప్రశంసించారు.

# బిసి రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త ఆగస్టు 1:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం వివిధ సామాజిక శక్తులు మరియు టి.జె.ఎస్ పార్టీ చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఈ రిజర్వేషన్లు సాధించగలిగామని, ఇప్పుడు వాటికి చట్టబద్ధమైన రక్షణ కల్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని టి.జె.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ అన్నారు.శుక్రవారం టి.జె.ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ఆమోదించి, తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా, ఈ రోజు ) హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో "బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు %-% కేంద్ర ప్రభుత్వ వైఖరి" పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని టి.జె.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కేంద్రం బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదంలో జాప్యం చేయడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజాస్వామ్యంలో బీసీలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో సమగ్ర హక్కులు అందించాలంటే రిజర్వేషన్లు అత్యంత కీలకమని తెలిపారు. ఈ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ వాదన అసంబద్ధమని, ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ విషయంలో స్పష్టమైన వైఖరి ప్రకటించకపోవడాన్ని విమర్శించారు.నేడు జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘాల నేతలు, మేధావులు, పౌరసంఘాల ప్రతినిధులు పాల్గొని, బీసీలకు న్యాయమైన రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన విధానాలపై చర్చ జరగనుందని తెలిపారు. ఈ సమావేశంలో టి.జె.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస, ప్రధాన కార్యదర్శులు నిజ్జన రమేష్, గోపగాని శంకర్ రావు, బీసీ సెల్ కన్వీనర్ జశ్వంత్ కుమార్, హైదరాబాద్ నగర అధ్యక్షుడు ఎం. నరసయ్య, భద్రాద్రి ఆంజనేయులు, ఆకుల శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం పద్మశాలి అన్న సత్ర ప్రధాన కార్యదర్శిగా రావిరాల వీరయ్య ఏకగ్రీవ ఎన్నిక

**దేవరకొండ నీలగిరి ప్రతినిధి**



శ్రీశైలం అఖిల భారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రం నూతన ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన రావిరాల వీరయ్యను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా కోశాధికారిగా 18 సంవత్సరాలుగా వివిధ పదవులను చేపట్టిన రావిరాల వీరయ్య నేడు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా రావిరాల వీరయ్య మాట్లా డుతూ తన ఎన్నికకు సహకరించిన అధ్యక్షులు కర్నాటి శ్రీధర్ కు చిలువేరు కాశీనాథ్కు కమిటీ పెద్దలకు పద్మశాలి కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.

# గందరగోళంలో అంగన్‌వాడీ సెంటర్లు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు: యడమ సునీత.

**నీలగిరి వార్త, కొండమల్లెపల్లీ:**



రాష్ట్రంలో ఉన్న దాదాపు 65,000 మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పరిస్థితి దయనీయంగా ఉందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను 65 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి రిటైర్‌మెంట్ చేసిన తరువాత వారికి టీచర్‌కు రూ.2,00,000, ఆయాలకు రూ.1,00,000లు వారికి చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్లకు సర్వీసును బట్టి సూపర్‌వైజర్ పోస్టులలో నియమించాలని, కనీస పెన్షన్ రూ.5,000లు చెల్లించకుండా గత 50 సంవత్సరాలుగా గౌరవ వేతనం పొందుతుండగా ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.18,000లు వేతనం చెల్లించాలని, సెంటర్ అద్దెలు, గ్యాస్, ఆరోగ్య లక్ష్మి బిల్లులు ప్రతినెలా చెల్లించాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 1000 పాఠశాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్ నిర్వహించాలని రూ.33 కోట్లు కేటాయించడం, అదే విధంగా నాలుగేళ్ళు నిండిన చిన్నారులను మాత్రమే ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్చుకోవాలి అనే నిబంధనలు అంగన్‌వాడీ కేంద్రాలకు మరియు నూతన విద్యా విధానం మధ్య తేడాలు స్పష్టమైన సమాచారం లేదన్నారు . దీనివల్ల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆందోళన చెందుతున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా మారిస్తే టీచర్లను, ఆయాలను మొదటి ప్రాముఖ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐసిడిఎస్‌లో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 50 సంవత్సరాల నుండి నిర్వహించబడుతున్న అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వీరికి పోటీగా తాత్కాలిక పద్ధతిలో ఒక టీచర్, ఒక ఆయాను నియమించడానికి బదులుగా అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు వేతనాలు పెంచి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని అన్నారు. లేని యడల రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని యడమ సుమతమ్మ డిమాండ్ చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో బీపీ షుగర్ చెకింగ్ మిషన్ బహుకరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి కుమారుడు డాక్టర్ నల్లమాద రణధీర్ రెడ్డి 3, 500 ఆర్థిక సాయంతో బీపీ ,షుగర్, చెకింగ్ మిషన్ను ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి, లయన్ శ్యాంప్రసాద్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి లయన్ లకుమారపు మల్లయ్య, కోశాధికారి లయన్ కొండూరు ఆంజనేయులు, జెడ్ సి లయన్ వనం శ్రీనివాసులు తో కలిసి ఆప్తమాలిస్టు హరికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాట్లాడుతూ షుగర్ బిపి చెకింగ్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులలో నిర్ధారణ చేయడానికి వీలుంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దాత నల్ల మాద రణధీర్ రెడ్డికి లయన్స్ క్లబ్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మిత్రులు పాల్గొన్నారు.



# మాధవరం గ్రామంలో క్షయవ్యాధి నిర్ధారణ వైద్యపరీక్షలు వైద్యాధికారి వినయ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:**

**ఆగస్టు 01**

మునగాల: మండలపరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మాధవరం గ్రామమనందు, నిక్షయ్ శివిర్ క్షయ వ్యాధి నిర్ధారణ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారి వినయ్ కుమార్, మాట్లాడుతూ, వారానికి మించి దగ్గు , దగ్గినప్పుడు కళ్లే లో రక్తపు చారలు పడటం, చాతిలో నొప్పి, బరువు తగ్గడం రాత్రిపూట జ్వరం తో పాటు చమటలు రావడం, ఆకలిమందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేసి. స్థానిక ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్ధారణ పరీక్షలు చేపించు కోవాలనీ తెలియజేశారు.. క్షయ వ్యాధి సోకిన వారు 6నెలల మందులు వాడటం ద్వారా పూర్తిగా నయమవుతుంది దీనినీ నిర్లక్ష్యం చేయడం ద్వారా ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని మరణించవచ్చు.. ముందు జాగ్రత్తగా ప్రజలకు వ్యాధిపట్ల అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియ జేశారు. ఈవ్యాధి శరీరంలో అన్ని అవయ వాలకు వ్యాపిస్తుంది..ముఖ్యంగా వ్యాధిని రోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బిపి షుగర్, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు ,వృద్ధులకు ఈవ్యాధి త్వరగా సోకు తుంది కాబట్టి పౌష్టికాహార లోపం లేకుండా చూసుకోవాలి... ప్రస్తుతం 15 మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నాము.. ఈరోజు వైద్య శిబిరానికి మొత్తం 95మంది హాజరయ్యారు జిల్లా కేంద్రం నుండి తీసుకొని వచ్చిన డిజిటల్ ఎక్స్ రే ద్వారా 83మందికి పరీక్షలు చేశాము.. 27మంది నుండి కళ్లే సేకరించి పరీక్షల కోసం జిల్లా కేంద్రం లాబరేటరికి పంపించాము... 20 మందికి చిరు వ్యాధులకు మాత్రలు పంపిణీ చేశాము.. క్షయ వ్యాధి సోకిన వారికి . వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడానికి ప్రభుత్వం నుండి ఉచితంగా 6 నెలలు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్లు అందిస్తున్నాము,. ప్రజలు ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలను సద్వని యోగం చేసుకోవాలని తెలిపారు.. వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దోమల నివారణకు పరిసరా లను శుభ్రంగా ఉంచుకోవాలి వారానికి రెండుసార్లు డ్రైడే పాటించి నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి, దోమ తెరలను వాడాలి,డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపువ్యాధుల బారిన పడకుండా దోమలను నివారించాలి,ప్రజల భాగస్వామ్యంతో సీజనల్ వ్యాధులను అరి కట్టాలనీ






. అవగాహన కల్పించారు...ఈ వైద్య శిబిరాన్నీ ఎంపిడిఓ రమేష్ దీనధ యాళ్, పర్య వేక్షించారు.. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జయమ్మ,జిల్లా టీబీ కోఆర్డినేటర్ బడుగు ప్రసాద్, డి ఈ ఓ మాధవరెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్, ఏఎన్ఎంలు శాంతమ్మ, లలిత, హెల్త్ అసిస్టెంట్ లింగయ్య,. గ్రామపంచాయతీ సెక్రటరీ అక్షిత, ఆశ వర్కర్లు అరుణ, రమణ, లక్ష్మి , మేరమ్మ,అలివేలు, డి. నాగమణి, గ్రామపంచాయతీ వర్కర్లు తదితరులుపాల్గొన్నారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపోకు ప్రగతి చక్ర అవార్డులు అవార్డులను బహుకరించిన ఆర్‌ఎం, డిఎం.

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన 15 మంది ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు సాధించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం నల్గొండ ఆర్ఎం కార్యాలయంలో ఆర్ఎం జాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఉత్తమ ఉద్యోగులు 28 మందికి ప్రగతి చక్ర అవార్డులు అందజేశారు. ఇందులో దేవర కొండ డిపోకు చెందిన 15 మంది ఉద్యోగులు అవార్డులు సొంతం చేసుకోవడం డిపోకు గర్వకారణం అన్నారు.

బెస్ట్ కండక్టర్స్‌టి.ఎస్. రెడ్డి . జావిద్ అలీ . అజారుద్దీన్ ఆర్ శ్రీనివాసులు .కే బాలు పి దేవంత్ రావుబెస్ట్ డీజిల్ సేవ్ డ్రైవర్స్ వి.వి.రెడ్డి. కె.నగేష్‌బెస్ట్ టిమ్ డ్రైవర్స్.వి.వి.రెడ్డి ఏ. రమేష్ బి.యల్లయ్య.బెస్ట్ ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్స్ .జె.శివారెడ్డి.ఖదీర్ పాషా బెస్ట్ మెకానిక్‌బి. రాజేందర్ గౌడ్ బెస్ట్ శ్రామిక్‌వి. రాజశేఖర్



# సౌభాగ్యలక్ష్మీ రావమ్మా

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రావణమాస శోభతో పులకించింది. శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం రోజున తెల్లవారుజామున లక్ష్మీ అమ్మవారికి విశేష తిరుమంజనం స్నపనములు నిర్వహించి పట్టు వస్త్రములతో అలంకరించి అమ్మ వారిని సహస్రనా మాలతో లక్ష కుంకుమార్చన ఘనంగా నిర్వహించి సౌభాగ్య లక్ష్మీ రావమ్మా.... అంటూ మంగళ హారతులు పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణు గోపాలా చార్యులు అమ్మవారి వైభవాన్ని భక్తులకు తెలుపుతూ ఈ శ్రావణ మాసంలో లక్ష్మి అమ్మవారిని ఆరాధించి, అర్చించిన వారికి సకల సౌభాగ్యములు అష్ట ఐశ్వర్యములు కలుగుతాయని తెలిపారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదం అందజేశారు.

## పవిత్రోత్సవములకు అంకురార్పణ

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం నిర్వహించే పవిత్రోత్సవ కార్యక్రమాలకు శనివారం సాయంత్రం అంకురార్పణ చేశారు. మూడు రోజులపాటు పవిత్రోత్సవములు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.



# అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కన్వీనర్ మాజీ సైనికుల విభాగం జక్కుల శ్రీనివాస్ యాదవ్ కు ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కన్వీనర్, సర్వీస్ మెన్ సెల్ , తెలంగాణ గా నూతనంగా ఎన్నికైన దేవరకొండ పట్టణానికి చెందిన జక్కుల శ్రీనివాస్ యాదవ్ ను శుక్రవారం పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మధ్యలమ్మ దేవాలయంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ కుమార్ మాట్లాడుతూ యాదవ సోదరులు సోదరీమణులు యాదవ సమాజానికి సేవలు అందించి మరిన్ని పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇదే తరహాలో ప్రతి ఉద్యోగి సంఘాలలో పదవులు పదోన్నతులు పొందిన రాజకీయాలకు అతీతంగా సత్కారాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, తిమ్మాపురం పిఎ సిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, నేతాల వెంకటేష్ యాదవ్, నేతల శ్రీనివాస్ యాదవ్, శవ్వ వెంకటయ్య యాదవ్, మల్లయ్య యాదవ్ గెలమౌని యాదయ్య యాదవ్, గెలమౌని రాములు యాదవ్, రాములు యాదవ్, తిరుమలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# కలకోవ యాదిలో అమరవీరుల స్మారక సభ

## భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తొలి అమరుడు కామ్రేడ్ సీమా గురవయ్య

## ఎర్ర జెండా నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతుంది

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 01**

మునగాల: మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలోఎర్రజెండా నిరంతరం పేద ప్రజాల పక్షాన పోరాటాలు ఉద్యమాలు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ )సిపిఎం అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలకోవ గ్రామంలో గురువారం రాత్రి సురభి వెంకట నారాయణ అధ్యక్షతన జరిగిన అమరవీరుల స్మారకసభలో సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, మునగాల పరగణలో నాటి జమీందారు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తొలి అమరుడు సీమ గురవయ్య, ముదిగొండరామచంద్రయ్య,లతోపాటు అనేకమంది తమ ప్రాణాలను అర్పించారని. వారి ఆశయసాధన కోసం ఎర్రజెండా నాయకత్వాన కలకోవ గ్రామంలో మండవ కోటయ్య నుండి నేటి మండవ శాంతి వరకు అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించి ఈ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు.వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు ఎర్రజెండా నాయకత్వాన ప్రజాఉద్యమాలు నిర్మించాలని.అమరవీరులస్మారక సభ ద్వారావారిఅందరిని యాదిలో ఉంచుకొని వారికి విప్లవ జోహార్లుఅర్పించారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీజిల్లా కమిటీసభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ, జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీసభ్యులు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చందా చంద్రయ్య, మండవ వెంకటాద్రి, బి కృష్ణారెడ్డి, బి నాగయ్య, వెంకట కోటమ్మ, డి స్టాలిన్ రెడ్డి, ఎస్ పిచ్చయ్య,అనంత గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

-మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన జైలు తప్పదు

-మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే కేసులు తప్పవు.

- డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిపార్సు ఎస్పీ మహేష్ బి.గితే

-సిరిసిల్ల వేములవాడ ట్రాఫిక్ ఎస్సైలు దిలీప్ రాజు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదన్నారు మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి శుక్రవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్ప కుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహిం చడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని తెలి పారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహించాలనీ హెచ్చరించారు. వాహన దారులు రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుంది పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి ట్రాఫిక్ నియంత్రణపైన మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన







కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు ఇచ్చట సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్సై దిలీప్ వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు తన సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

# అన్నమాట నిలబెట్టుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

పదేళ్ల తర్వాత తెలంగాణలో పండుగ పాలకీడు మండలంలోని పలు గ్రామాలలో నూతన రేషన్ కార్డులు పంపిణీ

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ లకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు

తాసిల్దార్ కమలాకర్, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్

నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్, బోత్తలపాలెం, అలింగాపురం, రాఘవాపురం గుండ్లపాడు గ్రామాలలో శుక్రవారం నూతనంగా రేషన్ కార్డులు వచ్చిన లబ్ధిదారులకు తాసిల్దార్ కమలాకర్, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మార్కెట్ డైరెక్టర్ అందే రామకృష్ణ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు, ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, రేషన్ కార్డు ఆరోగ్య శ్రీ కార్డ్ గా అనేక ప్రభుత్వ పథకాలకు ఉపయోగ పడుతుందని చెప్పారు లబ్ధిదారులు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని హర్షం వ్యక్తం చేశారు, జానపహాడ్ లో జరిగిన కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు కూరపాటి శ్రీనివాసరావు జ్యోతి ఉమా పాల్గొన్నారు. మరియు గ్రామాల ప్రజలు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ ఏవో

నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 01:

మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో మండల వ్యవసాయ అధి కారి బండారు శివ పలు ఎరువుల దుకా ణాలను ఆకస్మికంగా తనిఖి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎవరైనా కాలం చెల్లిన పురుగు మందు లను అమ్మినచో వారి లైసెన్సులను రద్దు చేయడం అలాగే అన్నీ రకాల ఎరువు లను ఎమ్మార్పీ ధరలకే రైతులకు అమ్మకం చేయాలని సూచించడం జరిగింది. ఎవరైన ఎరువుల కృత్రిమ కోరత సృష్టిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరిం చడం జరిగింది. రైతులు తప్పనిసరిగా విత్త నాలు ఎరువులు, పురుగుమందుల విక్ర యాలకు సంబంధించిన రశీదు తీసుకో వాలి స్టాక్ రికా ర్డులను పరిశీలించారు. నిబం ధనలు అతిక్రమించి ఎరువుల వ్యాపారం చేస్తే అట్టి డీలర్స్ పై తమకు పిర్యాదు చెయ్యాలన్ని ఆయన కోరారు.





# ఏపీఎంగా శోభారాణిబాధ్యత స్వీకరణ

నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 01:

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నూతన ఏపీఎంగా శోభారాణి శుక్రవారం ఆమెబాధ్యతలు చేపట్టారు. అనంతరం మండల సమైక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ నాగమణి, సత్యనారాయణ, సత్యం, శ్రీశైలం, సావిత్రి, పద్మ, గీత తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్సై దిలీప్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలను నిర్దేశిత స్థలాలకు వెలుపల నిలిపివేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రాణాలకు ప్రమాదం కలిగే విధంగా వాహనాలను నిలిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు రూల్స్ పాటించాలంటే మొదట అవగాహన అవసరమని అందుకే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు ఈ అవగాహన కార్యక్రమంలో పలు సూచనలు నిబంధనలపై వివరంగా చర్చించగా ఆటో డ్రైవర్లు విశేషంగా స్పందించారని ట్రాఫిక్ ఎస్సై దిలీప్ తేలుపారు.




# ఉద్యోగం చేసే చోట, పని ప్రదేశంలో మహిళలను గౌరవించాలి

- మహిళా ఉద్యోగుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

- మహిళా వేధింపులపై డయల్ 100, షిటీమ్ పోలీస్ 8712686056 కు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.-నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

నీలగిరి వార్త, సూర్యాపేట:-



పని ప్రదేశంలో, ఉద్యోగం చేసే చోట మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ నరసింహ ఐపిఎస్ హెచ్చరించారు. పని చేసే చోట మహిళలకు భద్రత, భరోసా కల్పించడం అందరి బాధ్యత, మహిళలను గౌరవించడం మన సంప్రదాయం, వారి ఎదు గుదలగు తోడ్పాటు ఇవ్వాలని, మహిళా సాధికారిత సమాజానికి మంచిది అని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషు లతో సమానంగా రాణిస్తు న్నారని, కాలం, సమయం లెక్కచేయక పని చేస్తున్నారని అన్నారు. కుటుం బాన్ని పిల్లలను సరిదిద్దడంలో తల్లిగా మహిళా తన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తున్నదని, అలాంటి మహిళా సమాజంలో ఏదోరకంగా వేధింపులకు గురవుతూనే ఉన్నదని అన్నారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఎస్పి అన్నారు. ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంక్ లు, మార్కెట్ లు, ప్రభుత్వ ప్రవేటు సంస్థలు, ఫ్యాక్టరీలు, కూలీ ప్రదేశాలు ఇలా ఎక్కడైనా పని చేసేచోట మహిళలను వేధించిన, ఇబ్బందులకు గురి చేసిన, అపహస్యం చేసినా, కించపరిచినా చట్టపరంగా చర్యలు ఉంటాయని అన్నారు. వేధింపులకు సంబందించి డయల్ 100 కు, జిల్లా షిటీమ్ పోలీస్ 8712686056 నంబర్ కు ఫిర్యాదు చేయాలని ఎస్పి తెలిపారు.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

జిల్లాలో 59 బాలురు, 9 మంది బాలికలు మొత్తం 68 మంది బాలబాలికల సంరక్షణ జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



సిడబ్ల్యూసి ముందు హాజరుపర్చి బాల బాలికల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వ హించి అప్ప గించడం జరిగింది. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయి స్తున్న వారిపై 08 కేసులు నమోదు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్య క్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయ వంతం కోసం ఈసంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్ ,వివిధ శాఖల అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 68 మంది బాలబాలికలను గుర్తించి సి డబ్ల్యూ సి ముందు హాజరుపర్చగా వారి యొక్క తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అప్పగించడం జరిగిందని, వీరిలో బాల కార్మికులు – 30, బడికి వెళ్లని పిల్లలు – 38 మంది ఉన్నారు.18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 08 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వీధి బాలలను చూసినప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయ విద్యార్థులు యోగ పోటీల్లో సత్తా చాటారు

జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక

దేవరకొండ నీలగిరి వార్త

పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయ నల్గొండ విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన యోగా పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ఈ విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసులు మాట్లాడుతూ, యోగా కేవలం ఒక శారీరక వ్యాయామం కాదని, ఇది మానసిక ప్రశాంతతను, ఏకాగ్రతను పెంచుతుందని అన్నారు. ఆధునిక జీవితంలో ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవడం వల్ల విద్యలోను, ఇతర రంగాల్లోను మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. జిల్లా స్థాయిలో విజయం సాధించి, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా గొప్ప విజయాలు సాధించి, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన యోగా గురువులు, ఉపాధ్యాయులను కూడా ఆయన ప్రశంసించారు. విద్యార్థుల కృషి, అంకితభావం ఈ విజయాన్ని సాధ్యం చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# వైశ్య రాజకీయ రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆదివారం నాడు హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే వైశ్య రాజకీయ రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు అన్నారు... సూర్యాపేట జిల్లా నలుమూలల ఆర్యవైశ్య సంఘం తరపున ఆయన విస్తృతంగా పర్యటన చేశారు. . జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు, 23 మండలాలలో నాలుగు రోజులపాటు పర్యటించి, జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు మరియు సంఘం ముఖ్యులు ఆగస్టు 3వ తేదీన హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగ బోయే "ఆర్యవైశ్య రణభేరి" మహాసభకు హాజరుకావాలని ఆర్యవైశ్యులను ఆహ్వా నించారు. ఈ పర్యటనకు స్పందనగా సుమారు 2000 మంది స్వచ్ఛందంగా తరలివస్తు న్నారని వారు తెలిపారు. వీరందరికీ చిట్యాల బస్టాండ్ ఎదురుగా ప్రత్యేక ఏర్పాట్లతో భోజన సదుపాయం కల్పించబడిందని, ఆర్యవైశ్యులు పెద్దసంఖ్యలో తరలి రావాలని అన్నారు. ఆర్యవైశ్య సంఘ బలోపేతానికి, సమైక్యతకు ప్రతీకగా మహాసభ నిలుస్తుందని వెంపటి వెంకటేశ్వరరావు అధ్యక్షులు, నిర్వాహకులు తెలిపారు.



# మాచారెడ్డి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమావేశం నిర్వహిణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా. మాచారెడ్డి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమావేశం శు క్రవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సబా అధ్యక్షతనగా ఎందేవయ్య వహించగా. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్, సిపిఐ సహాయ కార్యదర్శి పి.బాలరాజ్ హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వము 12 సంవత్సరాలుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దగ్గరవుతున్న ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందని వారన్నారు కేంద్ర ప్రభుత్వము నల్ల చట్టాలతో స్వామినాథ కమిటీని కూడా సిఫార్సును అమలు చేయకుండా 44 చట్టాలను నాలుగు చట్టాలు కుదింపజేయడం దాంట్లో వ్యవసారంగాన్ని చేర్చడం కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయంగాను అప్పజెప్పడానికి ముందడుగు వేస్తుందని వారన్నారు ఇప్పటికైనా మాచరెడ్డి మండలం కేంద్రంలో రైతులు కార్మికులు నిరుపేదలు ఉన్నటువంటి మండలాన్ని రైతులు సాగు చేసుకుంటున్నా అడవు భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని తప్పుడు పడ్డదాని సరి చేసి ఇవ్వాలని అట్లాగే నిరుపేదలకు భూమి ఇందిరమ్మ ఇండ్లు భూమి కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు షాదీముఖ ముబారక్ కళ్యాణ లక్ష్మి రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని, కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను గత పది సంవత్సరాలుగా నిరుపేదలకు ఎలాంటి పథకాలు ఇవ్వకుండా గత ప్రభుత్వము కేవలం వారి కార్యకర్తలకే ఇవ్వడం జరిగిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము ప్రజల సంక్షేమ ధ్యేయంగా అందరికీ అందేలాగా చూడాలని వారన్నారు అదేవిధంగా ఈనెల 6 ఆరో తేదీ కామారెడ్డి మున్నూరు కాపు సంఘం లో సిపిఐ జిల్లా 3 వ. జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నందున ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూ నంనేని సాంబశివరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కామారెడ్డి జిల్లా ఇన్చార్జి పశ్య పద్మ. సిపిఐ కామారెడ్డి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది. వి ఎల్ నరసింహారెడ్డి హాజరవుతారు కావున మండల సంబంధించిన సిపిఐ మరియు ప్రజా సంఘాల కార్మిక సంఘాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్ సిపిఐ మండల కార్యదర్శి ఎం దేవయ్య బి గంగాధర్ ఏ. భూమయ్య దేవరాజు ఎం రమేష్ అహ్మద్ ఖాన్ ఎల్లయ్య జి కృష్ణ కే మల్లేష్. సిపిఐ మాచారెడ్డి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.




# సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

## జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూడి రామారావు గౌడ్

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో జయంతి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆగస్టు10 తేదీన రవీంద్రభారతిలో జరిగే సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు వట్టికూడి రామారావు గౌడ్ పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై గౌడ్ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోల్ల మురళి గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం ప్రతి గౌడబిడ్డ కృషి చేయాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో కామారెడ్డి జిల్లా నుండి అధిక సంఖ్యలో గౌడ సోదరులు హాజరై పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈపోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జై గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బొంబోతుల లింగాగౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్,ఇందూరి సిద్ధా గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రోళ్ల శేఖర్ గౌడ్, జై గౌడ ఉద్యమం మాచారెడ్డి మండల అధ్యక్షులు బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్, పల్లె దేవేందర్ గౌడ్, భూపతి గౌడ్ జిల్లా గౌడ సంఘం నాయకులు పాల్గొనడం జరిగినది.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు .

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ తండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు నేనావత్ రవి కుమార్ ఇటీవలే ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై చనిపోవడంతో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబానికి శు క్రవారం ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల ఆధ్వర్యంలో రూ.10 వేలు రవికుమార్ కుటుంబానికి అందజేశారు. రవికుమార్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భార్య, పిల్లలకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తమ వంతు సహాయంగా ఒక పదివేల రూపాయలను ఆర్థిక అందజేశామన్నారు. ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులు కిరణ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచం సిద్దు, మరియు ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్ , గ్రామ అధ్యక్షులు ప్రకాష్,ఎంవైఎఫ్ అధ్యక్షులు భాగేష్, హైమద్, మహిపాల్, కైలాష్ , రాజేందర్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు రెస్టారెంట్లలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక దాడులు..

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని ప్రముఖ హోటల్ కి రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం వారి నోటీసులు 30వేల రూపాయల భారీ జరిమానా..తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ తర్వాత ఉన్నతాధికారులు మరియు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి. రోహిత్ రెడ్డి శ్రీషిక పి.స్వాతి వి.అంకిత్ రెడ్డి లతో కూడిన బృందం వేములవాడ మండల కేంద్రంలో గల తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో భోజనం తయారు చేయడం కిటికీలకు మెష్ లేక పోవడం పెస్ట్ కంట్రోల్ పాటించక పోవడం అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే మరియు ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటు వంటి నూనె మరియు దుమ్ము ధూళితో పేరుకుపోవడం,ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ మరియు హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను కుళ్లిపోయిన ఉడికిన గుడ్లు మరియు హానికర రసాయనాలతో కూడినటువంటి కృత్రిమ రంగులను బిరియాని మరియు ఇతర ఆహార తయారీకి ఉపయోగించడం గుర్తించడం జరిగింది. రెస్టారెంట్ నందు 20 వేల 500 రూపాయల విలువ గల సుమారు 70 కిలోల నిల్వ ఉంచిన మాంసం కాలం చెల్లిన టీ పౌడర్ మరియు ఇతర ముడి సరుకులు లేబుల్ డిఫెన్స్ కలిగినటువంటి కాజు మసాలా పొడులు మిగిలి ఉంచిన బిర్యాని,మరియు ఇతర ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హోటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్క్ఫోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది, మరియు ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. అదే విధంగా మునిసిపల్ అధికారుల సమన్వ యంతో హోటల్ నందు పూర్తిగా అపరిశు భ్ర వాతావరణ ఉన్నందున మరియు ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 మున్సిపల్ చట్టం 2019 ని ఉల్లంఘించినందుకు గాను వేములవాడ మున్సిపల్ అధి కారులచే 30 వేల రూపాయల జరిమానా విధించి రెస్టారెంట్ ను తదుపరి రెక్టిఫికేషన్ చర్యల నిమిత్తం తాత్కాలికంగా మూసి వేయించడం జరిగింది. అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల రుచి హోటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం ఫుడ్ హ్యాండ్లర్స్ గ్లౌజ్ మరియు హెయిర్ క్యాప్స్ ధరించకపోవడం వండిన ఆహారంపై మూతలు కప్పకపోవడం,



ఈగలతో కూడిన ఆహారం ఉండడం, మూతలతో కూడిన డస్ట్ బిన్స్ వాడక పోవడం,పెస్ట్ కంట్రోల్ లేకపోవడం స్టోర్ రూమ్ లో వంటకు ఉపయోగించేటు వంటి నాణ్యతలేని ముడి సరుకులు ఉండడం కుళ్ళిపోయిన ఫంగల్ ఇన్ఫెక్టెడ్ కాలిఫ్లవర్ క్యారెట్ మరియు ఇతర కూర గాయలు ఆహార తయారీకి ఉపయో గించడం మరియు కాలం చెల్లిన ముడి సరుకులు, హోటల్ యాజమాన్యం కలిగి ఉండాల్సినటువంటి తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడం తో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం 2006 ఉల్లంఘించి నందుకు గాను,వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది మరియు అనుమానిత ఆహార పదార్థాల శాంపులను సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్ లో గల ల్యాబ్ కు పంపించడం జరిగింది.అదేవిధంగా వెయ్యి రూపాయల విలువగల 5 కిలోల పురుగులతో కూడిన మైదాపిండి కుళ్లిపోయిన కూరగాయలు కాలం చెల్లిన ముడి సరుకులను ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. నిబంధనలు పాటించని ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చి చెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయినవి. జ్యోతిర్మయి మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ఎమ్మెల్యే మదన్మోహన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న లీగల్ అథారిటీస్ మెంబర్ సామల ప్రభాకర్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ మండల్ ఆత్మకూర్ గ్రామ లీగల్ అథారిటీ కమిటీ సభ్యులు సామల ప్రభాకర్ పలువురు నాయకులు శాసనసభ్యులు మదన్ మోహన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ఎమ్మెల్యే మదన్మోహన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పలువురు నాయకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ జన్మదిన పురస్కరించుకొని జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, అల్లం శీను, కంఠం, నరేష్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# హుకుంపేట మండల పరిధిలో సారా బట్టీలపై వరుస దాడులు

## సారా తయారికి వినియోగించే 5000 లీటర్ల బెల్లం పులుపు, సారా ధ్వంసం

**హుకుంపేట నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి జిల్లా హుకుంపేట మండలం పరిధిలో గల పలు ప్రాంతాల్లో పాడేరు ఎక్సైజ్ సీఐ ఆచార్య ఆధ్వర్యంలో నేడు సారా బట్టీలు పై మెరుపు దాడులు చేపట్టారు. ఈ దాడులపై సీఐ ఆచార్య మీడియాతో మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు మరియు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాలు డి.ఎస్.పి అహ్మద్ పర్యవేక్షణలో నేడు ఎక్సైజ్ శాఖ,ఎన్ఫోర్స్మెంట్ హుకుంపేట పోలీసులు మమేకమై మూకుమ్మడిగా హుకుంపేట మండలం తీగల వలస పంచాయతీ పరిధిలోగల రాతులుపుట్టు గ్రామ పరిసరాల్లో సారా బట్టీలపై దాడులు చేసి సారా తయారీకి సిద్ధం చేసిన 5000 లీటర్ల బెల్లం పులుపును కొంత సారాను ధ్వంసం చేయడం జరిగిందని, పోలీసులను చూడగానే సారా తయారు చేస్తున్న వారు పారిపోయారని వారిని కూడా వేగవంతంగా పట్టుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా యువతకు చెపుతున్న ముఖ్య విషయం ఏమిటంటే గంజాయి సారాయి వంటి జోలికి వెళ్లి మీ జీవితాలు నాశనం చేసుకోవద్దని శ్రద్ధగా చదువుకొని బంగారు భవిష్యత్తు ఏర్పరచుకోవాలని అలాగే మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి పండించిన సారాయి తయారుచేసిన సంబంధిత తక్షణమే మాకు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడడం జరుగుతుందని తెలుపుతూ నవోదయ కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వలన జరిగే నష్టాలు ప్రజలకు తెలియజేస్తామని, ఏది ఏమైనప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి, సారాయి వంటివి పూర్తిస్థాయిలో నిర్మూలన చేసి ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి, సారా వంటి పదాలు కూడా వినపడకుండా చేయడమే ధ్యేయమని తెలిపారు. ఏదేమైనా ఈ మధ్యకాలంలో జరుగుతున్న వరుస దాడులు సంబంధిత అధికారులు పనితీరు చూస్తుంటే ఏజెన్సీ ప్రాంతంలో మత్తు పదార్థాలు అనే పేరు రాబోయే రోజుల్లో వినబడదు అనడంలో ఎటువంటి సందేహం లేదు.



# అభివృద్ధి సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద పేదలకి నేరుగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు.శుక్రవారం తాళ్ళపూడి మండలం గజ్జరం, కొవ్వూరు మండలం ఆరికిరేవు, పసివేదల గ్రామాల్లో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో శాసనసభ్యులు పాల్గొన్నారు. ఇంటి వద్దకే పింఛన్లు అందజేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ దృక్పథాన్ని ప్రజలు కొనియాడుతున్నారని ఆయన తెలిపారు.గతంలో తాళ్ళపూడి మండలం మలకపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మూడు దివ్యాంగుల తల్లిదండ్రులు తమ పిల్లల పింఛన్లను రూ.6,000/- నుంచి రూ.15,000/-కి పెంచాలంటూ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుకు అర్జీలు సమర్పించారని, సీఎం వెంటనే స్పందించి మంజూరు చేశారని శాసనసభ్యులు పేర్కొన్నారు.

**పంపిణీ వివరాలు:**

తాళ్ళపూడి మండలం గజ్జరం గ్రామంలో లబ్ధిదారి పెంటా మధురిమ కు హెల్త్ పెన్షన్ రూ.15,000/-, కొవ్వూరు మండలం ఆరికిరేవు గ్రామంలో లబ్ధిదారి మారిశెట్టి వెంకన్న కు హెల్త్ పెన్షన్ రూ.15,000/-, కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో లబ్ధిదారి అలజింగి అరుణ కు హెల్త్ పెన్షన్ రూ.15,000/- మంజూరు చేసినట్లు తెలిపారు. జూలై ఒకటవ తేదీన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఒక్క నెలలో కార్యరూపం అయ్యేలా చూడడం జరిగిందని తెలిపారు. తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో తాళ్లపూడి మండలానికి చెందిన ఆరు లబ్ధిదారులకుగురికి 2, 65348 రూ సీఎం సహాయనిధి చెక్కులను కూటమి నాయకులతో కలిసి చెక్కులు అందజేశారు అనంతరం రావురుపాడులో జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి ఆధ్వర్యంలో మూడు లక్షల వ్యయంతోనిర్మించిన అపర కర్మల భవనాన్ని జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఏఎంసి వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి కూటమి నాయకులతో కలిపి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ రేకపల్లి ముత్యాలరావు, సిద్ధి దుర్గాప్రసాద్, గాజుల శ్రీనివాస్ స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# గందసిరి గ్రామంలో ఆయిల్ ఫామ్ పై అవగాహన కార్యక్రమం

**ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 1.**

గందసిరి గ్రామంలో శుక్రవారం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ, నూనె పంట ఒకసారి నాటితే ముప్పై సంవత్సరాల వరకు దిగుబడి ఇచ్చే లాభదాయక పంట అని తెలిపారు. ఈ పంట కోతుల దాడులకు గురికాకుండా, ప్రకృతి ప్రభావానికి తక్కువగా లోనవుతుందన్నారు. చీడపీడలు తక్కువగా వచ్చే ఈ పంటకు మార్కెట్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు.ప్రభుత్వం రెండు వందల రూపాయల విలువ గల మొక్కను ఇరవై రూపాయలకు అందించడమే కాకుండా, నాలుగు సంవత్సరాల పాటు ఏకరాకు సంవత్సరానికి నలభై రెండు వందల రూపాయలు నిర్వహణ ఖర్చులుగా ఇచ్చుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా నూనె పంట సాగుకు నీటి పొంగుల పరికరాలపై ఎస్సీ, ఎస్టీలకు శాతం చొప్పున పూర్తిగా, బీసీలకు మరియు చిన్న, సన్నకారు రైతులకు తొంభై శాతం, ఇతరులకు ఎనభై శాతం వరకు రాయితీలు అందుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మల్లెల రామారావు, మల్లెల వెంకట్రావు, జవాజి గోవిందరావు, మట్ట సీతారామిరెడ్డి, వాచేపల్లి గోవర్ధన్, దారాగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వనం వారి కృష్ణాపురంలో రేషన్ కార్డుల పంపిణీ

**ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 1.**

వనం వారి కృష్ణాపురం గ్రామంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కొత్తగా కార్డులు పొందిన లబ్దిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి మోర శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పనితి పాపారావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిలి తిరుపయ్య, సోమగాని నాగేశ్వరరావు, దోమల కృష్ణ, నెల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు.



# ఆరేపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల కలెక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని ఆరేపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను , అన్ని తరగతి గదులను, పాఠశాల ఆవరణను పరిశీలించి ఆవరణలో కలుపు పిచ్చి మొక్కలు ఉండడం పట్ల ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా విధులకు గైరాజరైన వాచ్ మెన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. విద్యార్థుల చేత హిందీ, ఇంగ్లీష్ పుస్తకాలను చదివించి పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, ఇష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. యూనిఫామ్స్ నోట్ బుక్స్ వచ్చాయని అంటూ వాకాబు చేశారు. పదవ తరగతి విద్యార్థి యూనిఫామ్ వేసుకోకుండా ఉండడం గమనించిన కలెక్టర్ సంబంధిత ఉపాధ్యాయుని యూనిఫామ్ లేనిది అనుమతించకూడదని తెలుపుతూ విద్యార్థి తల్లిదండ్రులతో చరవాణిలో మాట్లాడి యూనిఫామ్ యొక్క ప్రాముఖ్యత ను గురించి కలెక్టర్ వివరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, టాయిలెట్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిశుభ్రకరమైన వాతావరణ ఉండేలా చూసుకోవాలని అధ్యాపకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# మండల అధ్యక్షులు పార్టీని బలోపేతం చేయాలి

-బిజెపి పార్టీ ప్రతి కార్యకర్త సిద్ధాంతం కోసం పనిచేస్తాడు.-పార్టీ లో మండల అధ్యక్షుని పాత్ర కీలకం. -చంద్రశేఖర్ తివారి రాష్ట్ర సంస్థగత ప్రధాన కార్యదర్శి.






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ను లూటి చేస్తుంది.బిఆరెస్ పది సంవత్సరాలు లూటి చేసింది.తెలంగాణ ప్రజలు ఎన్నికల్లో ఇప్పుడు బిజెపి కి అధికారం కట్టబెట్టానికి రెడీ గా ఉన్నారు.చంద్రశేఖర్ తివారి రాష్ట్ర సంస్థగత ప్రధాన కార్యదర్శి.భారతీయ జనతా పార్టీ తెలంగాణ మండల అధ్యక్షుల ప్రశ్నిక్షణ శిభిరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి ఇంజరింగ్ కళాశాల లో రెండవ రోజు తొమ్మిది జిల్లా ల మండల అధ్యక్షుల శిక్షణ తరగతులను అభయ్ పాటిల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల ప్రభారీ తరగతులను ప్రారంభించారు.ఈ శిక్షణ తరగతులలో రెండవ రోజు ఐదు కాలంశాలు శిక్షణ ఇచ్చారు. అభయ్ పాటిల్ ఎన్నికల నిర్వహణ, ఎన్నికల వ్యూహం అనే అంశం పై శిక్షణ ఇచ్చారు. నాల్గవ కాలంశం దుగ్యాల ప్రదీప్ కుమార్ మన కార్యాచరణ పద్ధతి, సమావేశాలు, పర్యటనలు సమన్వయము, సంభాషణ, సర్వవ్యాపి, ఆలోచన అనే అంశం పై మాట్లాడారు. ఐదవ కాలంశం లో డా ఎస్ ప్రకాశరెడ్డి, ప్రకాష్ బాబు వీరు మీడియా, సోషల్ మీడియా, మన నరేటివ్, వాట్సాప్ గ్రూప్, సరల్ యాప్, నమో యాప్, అనే అంశం ల పై శిక్షణ ఇచ్చారు. ఆరవ కాలంశం గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గ్రూప్ చర్చ, మండలలో కార్యాచరణ ప్రణాళిక పై శిక్షణ ఇచ్చారు. ఏడవ కాలంశం చంద్రశేఖర్ తీవారి బిజెపి రాష్ట్ర సంస్థగత ప్రధాన కార్యదర్శి కార్యకర్త భావన, మండల అధ్యక్షుని పాత్ర, స్వశక్తి మండల సంకల్పం అనే అంశాల పై మండల అధ్యక్షులు కు దిశ నిర్దేశం చేశారు.ఈ శిభిరం లో ఎం ధర్మారావు జాతీయ కౌన్సిల్ సభ్యులు, డా విజయ రామారావు, వన్నాల శ్రీరాములు, ప్రశిక్షణ తరగతుల కన్వీనర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ రావు, క్రాంతికుమార్, కొండేటి శ్రీధర్, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, డా విజయ చందర్ రెడ్డి, తొమ్మిది జిల్లాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ భాజ్ పాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పలు పథకాల కింద చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా లోని మేయర్స్ సమావేశ మందిరంలో ఆయన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయి లతో కలిసి జిడబ్ల్యూఎంసి పరిధిలోని పరకాల నియోజకవర్గ 15,16,17 డివిజన్లలో అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్యం నిర్వహణ, మంచినీటి, విద్యుత్ సరఫరాకు సంబంధించిన పలు సమస్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టాంప్ డ్యూటీ నిధులతో మూడు డివిజన్లో సుమారు 727 లక్షల రూపాయలతో 32 అభివృద్ధి పనులు చేపట్టగా అందులో దాదాపు కోటి రూపాయల వ్యయంతో 18 పనులు పూర్తయినాయని, కోటి రూపాయల వ్యయంతో కొనసాగుతున్న రెండు అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులకు వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించాలన్నారు.

వర్షాకాలం నేపథ్యంలో ప్రణాళికబద్ధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాలని, మురుగు కాలువలలో పూడికలు తీయడంతోపాటు, చెత్త సేకరణ, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమలు ప్రబలకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరగా లన్నారు. డివిజన్లలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ నీటి ప్రెషర్ వల్ల నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలన్నారు. స్వచ్ఛ మైన మంచినీటిని అందించుటకు ట్యాంకులు ఎప్పటికపుడు శుభ్రం చేస్తూ వాటి వివరాలు ఆయా ట్యాంకులపై ప్రదర్శిం చాలన్నారు. గాడిపల్లి లో మంచి నీటి పైప్లైన్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. బల్దియాకు సంబంధించిన వార్డ్ ఆఫీసర్, పారిశుద్ధ్య, మంచినీటి సరఫరా, విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు, బల్దియా టోల్ ఫ్రీ నెంబర్లు మూడు డివిజన్లోని ఈ 11 గ్రామాల కూడలిల గోడలపై ప్రదర్శించాలని, ఏమైనా సమస్య ఉత్పన్నమైతే ఆయా ప్రాం తాల ప్రజలు అధికారులను సంప్రదించి పరిష్కరించు కోవచ్చునని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్షిస్తూ 404 ఇందిరమ్మ ఇండ్లు కేటా యించగా అందులో 296 మంది లబ్ధి దారులకు మంజూరు చేయగా, మిగిలిన 108 ఇళ్లను త్వరితంగా లబ్ధిదారులకు అందజేయా లన్నారు. ధర్మారంలో మహిళల కొరకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



అనంతరం గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్ట్ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంచార్జ్ ఎస్ ఈ మహేందర్ వివరించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జ్ ఎస్ ఈ, సి పి లు మహేందర్, రవీందర్ రాధాకర్, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, ఎలక్ట్రికల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ డ్యూటీ మీట్ విభాగంలో. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి. ఆర్. ఓ ఫోటోగ్రాఫర్ కు బంగారు పతకం.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నిన్న ప్రారంభమైన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి. ఆర్. ఓ మన్నవ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటో గ్రఫీ విభాగంలో బంగారు పతకాన్ని సాధించి భద్రాద్రి పోలీస్ జోన్ కు తొలి బంగారు పతకాన్ని అందించాడు.

## నూతన అతిథి గృహాన్ని ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయన రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ లోని సుబేదారి ప్రాంతంలో నూతనంగా నిర్మించిన అతిథి గృహాన్ని గెస్ట్ హౌస్ ను స్థానిక వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి శ్రీనివాస్ వరంగల్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, డిపిఈఓ వరంగల్ అర్బన్ (నోడల్) చంద్రశేఖర్, వరంగల్ రూరల్ డిపిఈఓ అరుణ్ కుమార్,డిపిఈఓ జనగాం అనిత, డిపిఈఓ భూపాలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంసెట్ ర్యాంకుతో ఎంపికైన విద్యార్థినికి ఆర్థిక సహాయం

**ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 1.**



ముదిగొండ మండలం వలభి గ్రామానికి చెందిన పేదకుటుంబం దరిపల్లి పుల్లయ్య, జానకీ దంపతుల కుమార్తె అనుషా ఈ సంవత్సరం ఎంసెట్ పరీక్షలో 40 వేల ర్యాంక్ సాధించి ఏఐయంఎల్ బిటెక్ మొదటి సంవత్సరం చదివేందుకు అవకాశాన్ని పొందింది. ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబానికి సహాయంగా ముదిగొండ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి అనుషాకు రూ.22 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య కోసం పట్టుదలతో ముందుకు సాగుతున్న పేద విద్యార్థులకు తమవంతుగా తోడుగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. అనుషా మంచి భవిష్యత్తు కోసం ప్రజలు, నాయకులు ఆశీస్సులు తెలియజేశారు.

## స్టేడియంలో తాత్కాలికంగా స్పోర్ట్స్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ,

తరగతుల వసతులను పరిశీలించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్, కమిషనర్, మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



హనుమకొండ జిల్లా లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తరగతుల వసతులను శుక్రవారం రోజున సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి , హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చౌహాన్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా మున్సిపల్, స్పోర్ట్స్ శాఖల అధికారులతో కలిసి స్టేడియంలో ఉన్న బాలుర,బాలికల వసతి గృహాలను పరిశీలించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ లో ని హకీంపేట లో మాత్రమే ఉన్నదని అంతే హంగులతో కూడిన రెండో క్రీడా పాఠశాల ఏర్పాటు ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్న క్రమంలో స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ కలిసి ముందుకు వెళ్తామని అన్నారు. మొదటి దఫా క్రీడా పాఠశాల తరగతుల ఏర్పాటుకు విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు, వసతులు పట్ల కచ్చితమైన ప్రణాళికల్ని అమలు చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యాలు నిర్వహిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాను రెండో రాజధానిగా చేయాలని గొప్ప సంకల్పంతో ముందుకు అభివృద్ధిలో ముందుకు వెళు తుందన్నారు. అలాగే హాకీ క్రీడకు కూడా అనువైన స్థలం ఏర్పడు చేసి ఈ స్టేడియానికే దగ్గర్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్కు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిపో మేనేజర్ తో నూతన కమిటీ పరిచయ వేదిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ఆర్టీసీ ఎస్సీ ,ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి డిపో మేనేజర్ కరుణ శ్రీ తో నూతన కమిటీ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి డిపో మేనేజర్ కరుణ శ్రీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ కామారెడ్డి డిపోకు మంచి పేరు ప్రఖ్యాత ఆర్టీసీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్య క్రమంలో రీజినల్ సెక్రటరీ మధుకర్, రీజినల్ అసిస్టెంట్ సెక్రటరీ మోహన్, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాల్, ప్రచార కార్యదర్శి దత్తాద్రి, జిల్లా అధ్యక్షులు మధు, సెక్రటరీ బాలయ్య, ప్రచార కార్యదర్శి లింగం, లీగల్ అడ్వైజర్ ప్రముఖ న్యాయవాది ఆజాద్, సభ్యులు తిరుపతి, మొగులయ్య, రాజమణి, లావణ్య, పద్మ, రాజి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# కామారెడ్డి డిపో మేనేజర్ తో నూతన కమిటీ పరిచయ వేదిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ఆర్టీసీ ఎస్సీ ,ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి డిపో మేనేజర్ కరుణ శ్రీ తో నూతన కమిటీ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి డిపో మేనేజర్ కరుణ శ్రీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ కామారెడ్డి డిపోకు మంచి పేరు ప్రఖ్యాత ఆర్టీసీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్య క్రమంలో రీజినల్ సెక్రటరీ మధుకర్, రీజినల్ అసిస్టెంట్ సెక్రటరీ మోహన్, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాల్, ప్రచార కార్యదర్శి దత్తాద్రి, జిల్లా అధ్యక్షులు మధు, సెక్రటరీ బాలయ్య, ప్రచార కార్యదర్శి లింగం, లీగల్ అడ్వైజర్ ప్రముఖ న్యాయవాది ఆజాద్, సభ్యులు తిరుపతి, మొగులయ్య, రాజమణి, లావణ్య, పద్మ, రాజి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

40 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ జిల్లా ప్రజలకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు. ముందుగా సదరం బిల్డింగ్ ను సందర్శించి ఈ బిల్డింగ్ రిపేరింగ్ పనులు పరిశీలించి సౌకర్యవంతంగా ఉండేలా మరియు సుందరంగా కనబడేలా మరమ్మతులు చేయించాలని, అదేవిధంగా సదరం వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ తదితర అన్ని సమకూర్చుకోవాలని ఆస్పత్రి సూపరింటిండెంట్ సూచించారు.మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షల నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంను సందర్శించి శిబిరంలో మహిళకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి అందరూ కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని చూచించారు. ఇట్టి ఆరోగ్య శిబిరంలో 86 మంది మహిళలకు వైద్య మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధ్య వయసులో అనేక కారణాల వలన మనుషులకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంటదని అలాంటి వ్యాధులను ముందే గుర్తించి చికిత్స చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు కాబట్టి 40 సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు.ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ , జనరల్ సర్జన్( శస్త్ర చికిత్సా నిపుణులు), ఆర్థోపెడిక్ ( ఎముకల వైద్య నిపుణులు ), ఆప్తాల్మిక్ ( కంటి వైద్య నిపుణులు),ఈ.ఎన్. టి.(చెవి,ముక్కు గొంతు వైద్య నిపుణులు) గైనిక్ విభాగము ( స్త్రీ వైద్య నిపుణులు ) తదితర విభాగాల వైద్య నిపుణులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరియు చికిత్సలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, అడిషనల్ డి.ఎం.ఈ. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మరియు ఆర్ .ఎం. ఓ. లు , వైద్యులు , నర్సింగ్ సూపరింటెండెంట్ , నర్సింగ్ సిబ్బంది , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సిరిసిల్ల చేనేత మహిళకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు..

-రాష్ట్రంలోనే అవార్డుకు ఎంపికైన తొలి చేనేత కార్మికురాలు -రాజన్న సిరిపట్టు పీతాంబరానికి దక్కిన గౌరవం

-45 రోజుల పాటు శ్రమించి చేనేత అద్భుతాన్ని సృష్టించిన రేఖ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన చేనేత మహిళ కళాకారురాలు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికయ్యారు. చేనేత రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా భావించే కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన వెల్ది రేఖను ఎంపిక చేశారు. ఈ అవార్డుకు ఎంపికైన తొలి మహిళా చేనేత కార్మికురాలు వెల్ది రేఖ నే కావడం విశేషం. చేనేత రంగంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేసిన ప్రముఖ చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ సతీమణి రేఖ చేనేత మగ్గంపై సృష్టించిన రాజన్న సిరిపట్టు పట్టు పీతాంబరానికి ఈ అరుదైన గౌరవం దక్కింది. 45 రోజులపాటు శ్రమించి చేనేత మగ్గంపై రూపొందించిన పట్టుచీరను అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపిక చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఖ్యాతిని తెలియ జేప్పేలా చేనేత దంపతులు హరిప్రసాద్, రేఖ లు ఈ పట్టు పీతాంబరాన్ని నేశారు. 48 ఇంచుల వెడల్పు ,అయిదు మీటర్ల పొడవుతో కూడిన ఈ పట్టు చీరలో కాకతీయుల శౌర్యానికి గుర్తు అయిన కమాన్ తో పాటు వేములవాడ రాజన్న కోడె మొక్కులను సూచించే జరీబుటాలను పొందుపరిచారు. సిరిసిల్ల చేనేత పనితనానికి గుర్తుగా నూలు పడుతున్న





మహిళ బొమ్మతో కూడిన జరీబుటాను పట్టుచీరపై నేసి అబ్బురపరిచారు. సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారులైన వెల్ది హరిప్రసాద్, రేఖ దంపతులు గత దశాబ్ద కాలంగా చేనేత రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. నేత పరిశ్రమకు కేంద్రమైన సిరిసిల్ల ఖ్యాతిని ఇముడించేలా రాజన్న సిరిపట్టు చీరను రూపొందించారు. అంతేకాక చేనేత రంగంలో కనీ వినీ ఎరగని రీతిలో అగ్గిపెట్టెలో ఇమిడే పట్టుచీర, దబ్బనంలో దూరే పట్టుచీరతో పాటు జి 20 లోగోను మగ్గంపైనేసి సాక్షాత్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు సైతం అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా జరిగిన మిస్ వరల్డ్ పోటీలలో సైతం చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ తన ప్రతిభను ప్రదర్శించారు. హరిప్రసాద్ నేసిన చేనేత కళారూపాలను చూసి దేశ విదేశాలకు చెందిన సుందరీమణులు





ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పోటీల సందర్భంగా జరిగిన ప్రదర్శనలో సైతం హరిప్రసాద్ వేసిన పలు పట్టుచీరలను వస్త్రాలుగా కుట్టి మిస్ వరల్డ్ పోటీ దారులు రాంప్ వాక్ చేశారు. అనుక్షణం చేనేత రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్న హరి ప్రసాద్ దంపతులను కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు కు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

# వేములవాడలో ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథులుగా ఆర్టీవో వంశీధర్ పట్టణ సీఐ వీరప్రసాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తిప్పాపూర్ ఆటో యూనియన్ జంక్షన్ చౌరస్తా వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీవో వంశీధర్ పట్టణ సీఐ వీరప్రసాద్ హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆటో కార్మికులకు పలు సలహాలు సూచనలు అందించారు అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇతర గ్రామాల ఆటోలు లోకల్ లో తిరగడం వల్ల తమకు ఉపాధి లేకుండా పోతుందని అన్నారు. అలాగే అర్ధరాత్రి ఒంటరి మహిళా వచ్చినా సరే ఆటో డ్రైవర్ లు వారిని ఇబ్బందులకు గురి చేయకుండా భద్రంగా గమ్యం చేరుస్తున్నామని తెలియజేశారు వేములవాడ ఆటో యూనియన్ సభ్యులు నియమ నిబంధనలకు లోబడి పని చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి రాజు కార్యదర్శి అక్కెనపల్లి శ్రీను కోశాధికారి ఎస్కే సాబీర్ పులివెందుల మల్లేశం నలిగేటి లింగయ్య బొడ్డు లక్ష్మణ్ షేక్ యూసఫ్ ఎస్డి అన్వర్ ఎస్డి మునుస్ సందెల దేవయ్య బొజ్జ సోజన్ దుంపట్ట నరసయ్య ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# పరిగి జనహిత పాదయాత్ర పాల్గొన్న కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర వికారాబాద్ జిల్లాలోని పరిగి నియోజకవర్గంలో ప్రారంభం అయ్యింది. జనహిత పాదయాత్ర తొలిరోజు అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలతో ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర రెండవ రోజు వికారాబాద్ జిల్లాలోని పరిగి నియోజకవర్గంలో రెండవ రోజు అట్టహాసంగా పరిగి మున్సిపల్ లోని తుంకుల గడ్డ లో నూతనంగా నిర్మించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో మొక్కలు నాటిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి, పొన్నం ప్రభాకర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో పాటు పర్ణిక రెడ్డి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిడుగు మమతా సాయిబాబా పాల్గొన్నారు.



# కోరేం అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాలవారోత్సవాలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ ఐసీడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరేం గ్రామంలో బోయినపల్లి సెక్టర్ అంగన్వాడి కేంద్రం కోరేం2 లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడీ టీచర్ రమ ఆద్వర్యం లో గర్భవతులకు బాలంతలకు కిశోర బాలికలకు మరియు మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది ఇందులో బాగంగా పిల్లలకు అన్నప్రసన్న కార్యకమం నిర్వహిచండం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్యామల గ్రామ కార్యదర్శి రవి ఆశా వర్కర్స్ శ్రీలత కల్పన ఆంగన్వాడి టీచర్ జవ్వాజి రమ ఏఎల్ఎంఎస్సీ కమిటి సభ్యురాలు ఏముండ్ల హేమలత కిశోర బాలికలు వేల్పుల వందన తదితరులు పాల్గోనడం జరిగింది అని తెలిపారు




# రాజన్న ఆలయంలోని పలు విభాగాలను పర్యవేక్షించిన కార్యనిర్వహణాధికారి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ రాజన్న ఆలయ ఈఓ రాధాబాయ్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లోని ముఖ్యమైన విభాగాలైన ప్రసాదముల తయారీ విభాగము ప్రసాద విక్రయ విభాగము ప్రోటోకాల్ విభాగములను ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాబాయి శుక్రవారం పర్యవేక్షించారు ప్రసాదములకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యత భక్తుల సమాచార కేంద్ర విభాగంలోని రిజిస్టర్ల నిర్వహణ మరియు ప్రసాద విక్రయ విభాగంలో టికెటింగ్ సిస్టం మున్నగునవి సక్రమంగా నిర్వహణ జరగాలని ఉద్యోగులను సూచించారు భక్తుల సమాచార కేంద్ర విభాగానికి విచ్చేయు భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని ప్రసాదం నాణ్యత లో ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాలని ఉద్యోగులు అందరూ సమయ పాలన పాటించాలని సూచించారు.

## హత్యాయత్నం కేసులో నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష 1000 వేయి రూపాయల జరిమాన

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు. బోయినపల్లి కి చెందిన పిర్యాది అలువాల లచ్చవ్వ భర్త ముత్తయ్య కులం యాదవ అనునామే తేదీ 17 ఫిబ్రవరి 2023 రోజున వేములవాడ పోలీస్ స్టేషన్ లో చేసిన పిర్యాదు ఏమనగా పిర్యాది కొడుకు శ్రీనివాస్ కి 15 సంవత్సరాల క్రితం వివాహం జరుగగా ఇద్దరు పిల్లలు సంతానం కలుగగా పిర్యాది కోడలు కొద్దీ రోజుల క్రితం పురుగుల మందు త్రాగి చనిపోవడంతో ఆమె మరణానికి ఆమె భర్త మరియు కుటుంబ సభ్యులే కారణమని భావించిన ఆమె తండ్రి అయిన భూపతి మల్లయ్య అన్న విజయ్ గ్రామం ఆర్అండ్ఆర్ కాలనీ చింతలటాణ తేదీ 17 ఫిబ్రవరి 23 రోజున బాధితుడు శ్రీనివాస్ మరియు అతని స్నేహితుడు మోహన్ లు చింతల్తానా గ్రామ శివారులోని తన ప్లాట్ వద్దకు వచ్చేసరికి నిందితులు ఇద్దరు కలిసి శ్రీనివాస్ ని కర్ర మరియు ఇనుప రాడుతో కొట్టగా తీవ్ర గాయాలు కాగా చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించినారని తెలుపగా అప్పటి యెస్ఐ ఎండి రఫీక్ ఖాన్ ఎస్ఐ కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారి అయిన సి.ఐ ఓ వెంకటేష్ దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్ఐ రవీంద్రనాయుడు కానిస్టేబుల్ మధుసూదన్ కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టు లో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాధవ్ నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీర ప్రసాద్ తెలిపారు పైకేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు ఎండి రఫీక్ ఖాన్ ఎస్సై సిఐ వెంకటేష్, ప్రస్తుత సిఐ వీర ప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి సిఎంఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు సిఎంఎస్ కానిస్టేబుల్ మధుసుదన్ కోర్ట్ కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభి నందించారు.

## ఏం అవ్వ బాగున్నారా అన్నం తిన్నారా రోజుకు ఎంత వరి నాట్లు వేస్తున్నారు

**వరి నాట్లు వేసే వారితో ముచ్చటించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న గ్రామంలో మార్గమధ్యలో వరి నాట్లు వేసే వారిని చూసి వారితో కాసేపు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముచ్చటించారు ఏం అవ్వ బాగున్నారా అన్నం తిన్నారా ఆరోగ్యం ఎలా ఉందో అంటూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు రొజు ఎంత వరి నాట్లు వేస్తున్నారని ఎంత కైకిలు వస్తుందని వారిని అడిగారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అనుపురం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో నాంపల్లి సెక్టర్ అంగన్వాడి కేంద్రం అనుపురం 2 లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడీ టీచర్ విమల ఉజ్వల ఆద్వర్యంలో గర్భవతులకు బాలంతలకు కిశోర బాలికలకు మరియు మహిళలలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది కార్యకమం నిర్వహిచండం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశా వర్కర్ ఆంగన్వాడి టీచర్లు విమల ఉజ్వల ఏఎల్ఎంఎస్సీ కమిటి సభ్యురాలు కిషోర బాలికలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గోనడం జరిగింది అని తెలిపారు.




## గిరిజన మైనార్టీ శాఖ మంత్రిని కలిసిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం హైదరాబాదులో సంక్షేమ గిరిజన మైనార్టీ శాఖ మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి .మాజీ శాసనసభ్యులు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు..



# నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు కీలకం.

**ఆధునిక ఫోరెన్సిక్ పద్దుతులు వినియోగించడం ద్వారా నేరాలను సమర్ధవంతంగా పరిష్కరించవచ్చు.. ఎస్పీ మహేష్ బి.గితే**

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతుల వినియోగం కీలకమని జిల్లా ఎస్పీ తెలిపారు నేర సంఘటన స్థలంలో ఆధారాల సేకరణ భద్రత లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా కేసుల దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగుతున్న నేపథ్యంలో కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమని అందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో మెడికల్ కళశాల వైద్య నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలోని ఇన్వెస్టిగేషన్ అధికారులకు స్టేషన్ రైటర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక శాస్త్రీయ విధానాల ద్వారా నేరాలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ మరింత ప్రావీణ్యం తో ముందుకు సాగుతోందని నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగుతున్న నేపథ్యంలో కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమన్నారు. ఇలాంటి శిక్షణల ద్వారా కేసుల విచారణలో మరింత నిష్ణాతులుగా తయారయ్యేలా పోలీస్ అధికారులకు సిబ్బందికి దోహద పడతాయన్నారు హత్యలు ఆత్మహత్యలు దొంగతనాలు మొదలగు నేర సంఘటనలో ఆధారాలు ఏ విధంగా సేకరించాలి ఏ ఆధారాలు సేకరించాలి ఏ విధంగా భద్రపరచాలి ఫోరెన్సిక్ ల్యాబరేటరికి ఎం ఎం పంపించాలనె అంశాలపై ఇన్వెస్టిగేషన్



అధికారులకు స్టేషన్ రైటర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి ఫోరెన్సిక్ సైన్స్ పై అవగాహన కల్పించిన మెడికల్ కళశాల వైద్య బృందాన్ని అభినందించి మెమోంటోస్ అందించిన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరి వైస్ ప్రెసిపల్ డా.లక్ష్మీ నారాయణ డా.నిర్విష హెడ్ఆఫ్ది డిపార్ట్మెంట్ ఫోరెన్సిక్ మెడిసిన్ డా. వినేయ్ మరియు కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్లు సిఐలు కృష్ణ మొగిలి శ్రీనివాస్ వీరప్రసాద్ శ్రీనివాస్ ఆర్ఐ లు యాదగిరి మధుకర్ ఎస్ఐ లు అన్ని పోలీస్ స్టేషన్ల రైటర్స్ పాల్గొన్నారు.

## మూడవీధుల పురోగతిని పరిశీలించిన తెలంగాణా రాష్ట్ర దేవాదాయ స్థపతి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి శ్రీ వల్లీనాయగం, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) అధికారుల అభ్యర్థన మేరకు వరంగల్ నగరానికి విచ్చేసి శ్రీ భద్రకాళీ దేవాలయ మాడవీధుల ప్రగతిని పరిశీలించి తమ సంతృప్తిని వ్యక్తపరిచారు. అనతి కాలంలోనే ఇంత వైభవంగా మాడవీధుల పనిని శరవేగంగా పూర్తిచేస్తున్నందుకు కుడా అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయానికి దక్షిణం వైపు మాడవీధుల నిర్మాణానికి కుడా అధికారులకు కొన్ని సూచనలు చేశారు. కుడా అధికారులు వాటిని ఆమోదించి ఆలయ కార్యనిర్వహణాధికారి ద్వారా శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆమోదానికి వెంటనే పంపిస్తామని తెలియజేశారు. స్థపతి వెంట భద్రకాళి శేషు అయ్యగారు, ఆలయ సూపరింటెండెంట్ అద్దంకి విజయకుమార్, కుడా పి.ఓ అజిత్ రెడ్డి, ఈ.ఈ భీంరావు, డి.ఈ.ఈ. రఘుబాబు, ఏ.ఈ.ఈ. వరుణ్, కాంట్రాక్టరు శ్రీధర్ రావు తదితరులున్నారు. ఈ రోజు ఉదయం వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అమ్మవారి దర్శనం అనంతరం మాడవీధులు పనులను పరిశీలించారు. వీరివెంట కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, ధర్మకర్తలు శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీమతి సుగుణ, శ్రీమతి మయూరి, స్రవంతి, పూర్ణచందర్, సతీష్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు. ఈ రోజు శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా దేవాలయానికి భక్తులు అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు.



## తీన్మార్ మల్లన్న ను కలిసిన గుడిసవాసులు

**కబ్జాదారుడు మోతీలాల్ కోసం తమ ఇండ్లను కూల్చి వేశారని ఫిర్యాదు!**

**ఇండ్ల కూల్చివేతతో సర్వం కోల్పోయామని ఆవేదన!**

**న్యాయం చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విన్నపం!**

**పేదలకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించిన తీన్మార్ మల్లన్న!**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మండలంలోని పోగుల ఆగయ్య నగర్ కు చెందిన గుడిసె వాసులు తమ ఇండ్లను భూ కబ్జాదారుడైన భూక్య మోతీలాల్ కోసం అధికారులు కూల్చివేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీసులో ప్రజాసంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, పోత సునీత ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం సమర్పించారు. పదహారేండ్లుగా పోగుల ఆగయ్య నగర్ లో తాము గుడిసెలు వేసుకొని జీవిస్తూ రేకుల షెడ్డులతో సిమెంట్ ఇటుకలతో ఇల్లు నిర్మించుకున్నామని వీటికి ఇంటి నెంబర్లు ఉన్నాయని, కరెంటు బిల్లులు కూడా చెల్లిస్తున్నామని ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా అధికారులు ఇండ్లు కూల్చివేయడం మూలంగా నిత్యవసర వస్తువులు సామాగ్రి వస్త్రాలు ధ్వంసమై లక్షలాది రూపాయల నష్టం జరగడంతో పాటు సర్వం కోల్పోయామని ఆవేదన చెందారు. బాధ్యులైన అధికారులు కబ్జాదారులపై చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు ఎమ్మెల్సీకి విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మున్సిపల్ పోలీస్ అధికారులకు ఫోన్ చేసి బాధితులకు అండగా నిలవాలని వారికి న్యాయం చేయాలని సూచించారు.త్వరలో సంఘటన స్థలాన్ని పరిశీలించి తగు విచారణ జరిగి న్యాయం జరిగేలా అధికారులకు ఆదేశిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు చాపతి కుమార్ గాడికి పోత సునీత మాదాసి సురేష్ ల తో పాటు భూపాధితులు ఇండ్లు కోల్పోయిన గుడిసవాసులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా. ఆటో కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.

**ఆటో కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు, అధ్యక్షుడు రవికుమార్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధి లోని చింతగట్టు క్రాస్ రోడ్డు వద్ద న్యూ కాకతీయ ఆటో యూనియన్ చింతగట్టు, మునిపల్లె, సుభాస్ నగర్ గ్రామాల ఆటో కార్మికులకు కాంగ్రెస్ నాయకులు ఏరుకొండ శ్రీనివాస్ ఆటో కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు %హూణఖ% అధ్యక్షుడు గుడిమల్ల రవి కుమార్ తొలుత ఆటో కార్మిక సోదరులు ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా యూనియన్ వారు ఏర్పాటు చేసిన ఆటో ర్యాలీ స్వయంగా ఆటో నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గత ప్రభుత్వం ఆటో కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తా అని హామీలకే పరిమితమైందన్నారు కానీ నేడు ప్రజాప్రతితం ఏర్పడక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆటో కార్మిక సోదరులకు 12,000 ఇచ్చే యోచన సన్నహాలు చేస్తూ ముందుకు వెళున్నారన్నారు. నాడు సాధనకై ఉద్యమం నిర్వహించి ఆటోలు బంద్ చేసి సకలజనుల సమ్మె భాగస్వామిలవుతూ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో తమ వంతు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో హసన్ పర్తి మండల కేంద్రంలో ఆటో కార్మిక సోదరులు ఎక్కువ స్థాయి ఉన్నారు. వారికి అన్ని రకాలుగా అండగా ఉంటూమన్నారూ. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో వారికి కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామనీ సందర్భంగా ఆటో కార్మికులకు హామీ ఇచ్చారు..గత 10సం. రాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు ఆటో కార్మికులను పట్టించుకోకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉచిత బస్ ప్రయాణం పెట్టి ఆటో కార్మికుల పొట్టగొట్టారని ఆటో కార్మిక సోదరులను రెచ్చ కొడుతూ వారి రాజకీయ పబ్బం కోసం ఆటో కార్మికులను వాడుకుంటున్నారన్నారు. కావున ఆటో కార్మిక సంఘాలు కార్మికులు మాయమాటలను నమ్మొద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కాజీపేట ఉర్సు దర్గా ఉత్సవాలకు పక్కడ్బందీ ఏర్పాటు చేయండి.

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఈనెల 20వ తేదీ నుండి మూడు రోజులపాటు నిర్వహించే కాజీపేట ఉర్సు ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కమిషనర్, బల్దియా అధికారులు, దర్గా పీఠాధిపతి తనయునితో కలిసి దర్గా, పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 20, 21, 22 మూడు రోజులపాటు జరిగే ప్రసిద్ధ గాంచిన ఖాజిపేట అఫ్జల్ బియాభాని దర్గాకు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తారని, వారి సౌకర్యార్థం ఏర్పాట్లతోపాటు పారిశుద్ధ్య పనులు, టాయిలెట్ల మరమ్మత్తులు, మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి తనయుడు సయ్యద్ భక్తియార్ సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, మాధవి లత, డి ఈ సంతోష్ బాబు,. తదితరులు పాల్గొన్నారు.





# కంగనా రనౌత్‌కు ఎదురుదెబ్బ.. నటి పిటిషన్‌ను తిరస్కరించిన హైకోర్టు..!

బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌కు పంజాబ్-హర్యానా హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బటిండా కోర్టులో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ పరువు నష్టం దావా రద్దు చేయాలంటూ కంగనా దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. ఐపీసీ సెక్షన్లు 499, 500 కింద అభియోగాలు మోపారని, మేజిస్ట్రేట్ జారీ చేసిన సమన్ల ఉత్తర్వు చట్టబద్ధమైనదని జస్టిస్ త్రిభువన్ దహియా సింగిల్ బెంచ్ స్పష్టం చేసింది. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఉద్యమంపై ఆమె చేసిన ట్వీట్‌పై పరువు నష్టం కేసు నమోదైంది. కంగనా చేసిన రీట్వీట్‌లో బటిండాకు చెందిన మహిందర్ కౌర్ ఫొటోలో అందులో ఉన్నది. ఢిల్లీ షాహిన్‌బాగ్ నిరసన తెలుపుతున్న మహిళలో లింక్ చేయడంపై తన పరువు భంగం కలిగించారని ఆమె కోర్టును ఆశ్రయించారు.దాంతో కోర్టు పరువు నష్టం కేసులో కంగనాకు వ్యతిరేకంగా సమన్లు జారీ చేసింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కంగనా రనౌత్ మరింత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని.. అన్ని ఆధారాలను పరిశీలించిన తర్వాత చట్టపరమైన ప్రక్రియ మేరకు మేజిస్ట్రేట్ సమన్లు జారీ చేశారని హైకోర్టు పేర్కొంది. ట్వీట్‌లో ఆమె ఉద్దేశమేమీ తప్పు కాదని.. సరిగ్గానే ట్వీట్ చేసిందని కంగనా తరఫు న్యాయవాది వాదనలు వినిపించినా కోర్టు అంగీకరించలేదు. కంగనా ఆ ట్వీట్ చేయలేదని.. కేవలం రీట్వీట్ చేసిందని.. ట్వీట్‌లో గౌతమ్ యాదవ్ పేరును చేర్చలేదని.. కంగనాపై మాత్రమే పిటిషన్ దాఖలైందంటూ చేసిన వాదనలను సైతం కోర్టు తోసిపుచ్చింది. ఈ కేసు 2021 రైతు ఉద్యమం సమయంలో కంగనా ఈ ట్వీట్ చేసింది. ఆ ట్వీట్‌లో మహిందర్ కౌర్ అనే 87 ఏళ్ల వృద్ధ మహిళ రూ.200 తీసుకుని ఆందోళనకు వచ్చినట్లుగా కంగనా ట్వీట్ చేశారు.



## సమంత వేలికి కనిపించిన స్పెషల్ రింగ్..ఎంగేజ్‌మెంట్ రింగా అంటూ కామెంట్స్

ఎ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రస్తుతం సినిమాల్లో బిజీగా లేకపోయినా, ఆమె గురించి నిత్యం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత తరచూ తన లైఫ్‌కు సంబంధించిన అప్డేట్లు పంచుకుంటూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటుంది. అయితే ఆమె దర్శకుడు రాజ్ నిడమోరు తో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు కొన్నాళ్లుగా నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇద్దరూ ఇటీవల అమెరికా వెకేషన్‌కు కలిసి వెళ్లినట్టు వార్తలు వచ్చాయి. అలాగే ఇటీవల ఒకే కారులో వీరిద్దరూ కనిపించడంతో ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందనే ప్రచారం ఊపందుకుంది.అయితే తాజాగా సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ ఫొటో ఈ వార్తలకు మరింత ఆజ్యం పోసింది. ఆ ఫొటోలో ఆమె ఒంటరిగా ఓ కేఫ్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించింది. కానీ ఆ ఫొటోలో అసలు హైలైట్ ఆమె చేతి వేలిపై ఉన్న ఓ ప్రత్యేకమైన రింగ్. ఈ రింగ్ ఓవల్ షేప్‌లో ఉండగా, ఆ రింగ్‌పైన స్టోన్ చుట్టూ డైమండ్లు అలంకరించి ఉన్నాయి. డిజైన్ చక్కగా ఉండడంతో పాటు లైటింగ్‌లో మెరుస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గతంలో ఎప్పుడు కూడా ఆమె చేతికి ఇలాంటి ప్రత్యేకమైన రింగ్ కనిపించలేదు. ఇది చూస్తే చాలామందికి ఒక డౌట్ వస్తుంది. ఈ రింగ్ రాజ్ నిడమోరు ఇచ్చిందా? అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇది ఎంగేజ్‌మెంట్ రింగ్ అని కూడా కొందరు కామెంట్ చేస్తున్నారు.రాజ్-డీకే డైరెక్ట్ చేసిన ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2, సిటాడెల్: హనీ బన్నీ వంటి వెబ్‌సిరీస్‌లలో సమంత ప్రధాన పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అప్పుడు నుంచే రాజ్‌తో ఆమె స్నేహం మొదలై, ఆ సంబంధం నెమ్మదిగా ప్రేమగా మారిందన్న వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల సమంత నిర్మించిన శుభం సినిమాకు రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేయడం కూడా ఈ సంబంధాన్ని బలపరచినట్టు అంటున్నారు.అయితే ఇప్పటివరకు ఈ రూమర్లపై న సమంత గానీ, రాజ్ గానీ స్పందించింది లేదు.

## చకచకా పెద్ది మూవీ షూటింగ్

కీలకమైన సన్నివేశాల చిత్రీకరణతో 'పెద్ది' సినిమా చకచకా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అందులో భాగంగా రామ్‌చరణ్‌తోపాటు-, ఇతర తారాగణంపై ఓ వేడుక నేపథ్యంలో సాగే సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సెట్‌ని తీర్చిదిద్దారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ చిత్రమిది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. రామ్‌చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం కోసం శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు రామ్‌చరణ్. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో కన్నడ నటు-డు శివరాజ్ కుమార్‌తోపాటు-, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్నారు.

## కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పుడే ప్రకటన




విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్ట్ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.

## రామాయణ మ్యూజిక్‌లో కొత్త ఒరవడి

### రుద్రవీణను ఉపయోగిస్తున్న ఎఆర్ రహమాన్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో 'రామాయణ'దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటు-డు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటు-డు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కై-కేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ దిగ్గజాలు, ప్రముఖ సంగీత దర్శకులు ఆ.. రెహమాన్, హన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.రామాయణం సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం భారతీయ వాయిద్యాలలో పురాతనమైన రుద్ర వీణను రెహమాన్ ఉపయోగించబోతున్నట్లు- సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే మ్యూజిక్ పనులు కూడా మొదలు పెట్టినట్లు- తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన వెలుబడలేదు.





## రామయణ కోసం కిశోర్‌ను వదిలేసిన రణ్‌బీర్

రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఈ సినిమా కోసం కిశోర్ కుమార్ బయోపిక్‌ను రణ్‌బీర్ వదులుకున్నారని బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ బసు తెలిపారు. మంచి నిర్ణయమే తీసుకున్నారని ప్రశంసించారు. దివంగత గాయకుడు, నటు-డు కిశోర్ కుమార్ బయోపిక్ గురించి కూడా అనురాగ్ బసు మాట్లాడారు.నేను రణ్‌బీర్‌తో మరో సినిమా చేయాలని ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నాను. కానీ, మా ప్రయత్నాలు ఫలించడం లేదు. రణ్‌బీర్ తన జీవితంలో ఏ విషయంలోనైనా నిజాయతీగా నిర్ణయాలు తీసుకుంటాడు. రామాయణఆఫర్ వచ్చినప్పుడే కిశోర్ కుమార్ బయోపిక్‌లోనూ అవకాశం వచ్చింది. ఈ రెండింటిలో ఏదోఒకటి ఎంపిక చేసుకోవడం చాలా కష్టం. రెండూ గొప్ప చిత్రాలే. ఫైనల్‌గా రణ్‌బీర్ రామాయణను ఎంపిక చేసుకున్నాడు. ఈ సినిమా కోసం ఆ బయోపిక్‌ను వదులుకున్నారని తెలిపారు. అనురాగ్ బసు కాంబినేషన్‌లో రణ్‌బీర్ హీరోగా 'బర్ఫీ', 'జగ్గా జాసూస్' రెండు సినిమాలు తెరకెక్కిన విషయం తెలిసిందే. ఇక కిశోర్‌కుమార్ బయోపిక్‌లో ఆమిర్ ఖాన్ నటించనున్నట్లు- వస్తోన్న వార్తలపై అనురాగ్ బసు స్పందించారు. దాని గురించి ఇప్పుడే చెప్పలేనన్నారు. అన్నీ ఓకే అయ్యాక అగ్రిమెంట్ మీద సంతకం చేసిన తర్వాతనే అధికారికంగా వెల్లడిస్తానన్నారు. ఇక రణ్‌బీర్ ప్రధాన పాత్రలో నితేశ్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా 'రామాయణ' రానుంది. వచ్చే ఏడాది దీపావళికి మొదటి పార్ట్ ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 2027లో రెండో భాగం విడుదల కానుంది.

## ఆసక్తికరంగా వచ్చినవ వాడు గౌతమ్ టీజర్

యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటివలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ఎ గణేష్, కీలక పాత్రలు పోహిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.